# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,220 | పేజీలు -12 | మంగళవారం -08 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## మమతకు భారీ షాక్: టీఎంసీకి, ఎంపీ పదవికి
# సీనియర్ నేత రాజీనామా

టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి సీనియర్ నేత సుఖేందు శేఖర్ రే రాజీనామా



- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత
- మమతా బెనర్జీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ
- పార్టీ పాలనలో అవినీతి, వైఫల్యాలే
- రాజీనామాకు కారణమని వెల్లడి

## ఇరాన్‌కు వెళ్లొద్దు.. ఆ దేశంలో ఉన్నవారు వెంటనే వచ్చేయండి
## భారతీయులకు కేంద్రం సూచన



- ఇరాన్‌కు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని భారతీయులకు సూచన
- ఇరాన్‌లో ఉన్నవారు వెంటనే దేశం విడిచి రావాలని విజ్ఞప్తి
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలే కారణం
- ఇరాన్‌పై ఇజ్రాయెల్.. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో నిర్ణయం

## జులైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం: పీయూష్ గోయల్

జులై నాటికి తొలి విడత ఒప్పందం కుదిరే అవకాశం



- పన్ను వివాదాలు ఉన్నప్పటికీ కొనసాగుతున్న చర్చలు
- భారత అతిపెద్ద వాణిజ్య భాగస్వాముల్లో భారత్



## 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణం

- స్కూళ్ల కుదింపు.. రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు
- తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత ఫైర్
- బఈఉ నిర్ణయం పేద, బాలికల విద్యకు గొడ్డలిపెట్టని విమర్శ

హైదరాబాద్: రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని

# జూన్ 15 తర్వాత తేలుస్తా..
# బరాబర్ జవాబిస్తా

## రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- హైదరాబాద్ అభివృద్ధిని కేంద్ర మంత్రి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు
- మెట్రో, మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శ
- ఉప్పల్ నియోజకవర్గంలో రూ.1600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హైదరాబాద్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జూన్ 15వ తేదీ తర్వాత ఆయన సంగతి బరాబర్‌గా తేలుస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్‌లో రూ.1600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సభలో సీఎం వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు మిగతా 2 లో



## ప్రధాని, రాష్ట్రపతి ఇద్దరూ ఉత్తర భారత్‌కు చెందినవారేనన్న రేవంత్ రెడ్డి
## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టిన శివసేన(యూబీటీ)

- దేశాన్ని విడదీయొద్దు.. రేవంత్ రెడ్డికి 'ఇండీ' మిత్రపక్షం హితవు!
- యుద్ధం వస్తే భారతీయులుగానే పోరాడతామని ఉద్ఘాటన
- ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకూడదని హితవు
- దక్షిణ భారత ప్రజలు రెండో శ్రేణి పౌరులుగా ఉండలేరని వ్యాఖ్య

## రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని
# కాగ్ బట్టబయలు చేసింది

## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య

- నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర
- కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేది



హైదరాబాద్: నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై మిగతా 2 లో

# ఆంధ్రా పేపర్ మిల్స్‌కు
# షోకాజ్ నోటీసులివ్వండి

## అధికారులకు పవన్ ఆదేశం

- ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు
- రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు
- నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలింది



అమరావతి: గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు మిగతా 2 లో



## రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయి

- రూ.20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వస్తున్నాయి
- 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి
- బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా భూములను సర్వే చేశాం
- గొడ్డలి పట్టుకునే చేతులకు రైతుల బాధలు గుర్తొస్తాయా?

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రూ.20 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వస్తున్నాయని.. మిగతా 2 లో



## ధవళేశ్వరం బ్యారేజీకి మహర్దశ.. రూ.124 కోట్లతో ఆధునికీకరణ పనులు!

- 46 ఏళ్ల తర్వాత ధవళేశ్వరం బ్యారేజీకి పూర్తి స్థాయిలో అప్‌గ్రేడేషన్
- తుప్పు పట్టిన 117 గేట్ల స్థానంలో కొత్త గేట్ల ఏర్పాటు
- రెండేళ్లలో పనులు పూర్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం

# గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో
# రాజకీయాలు చేసే అర్హత లేదు

## పరీక్షలంటే తెలియని వారు కూడా బురద జల్లుతున్నారు

- పశ్చిమగోదావరి జిల్లాలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కాజేసే ప్రయత్నం జరిగిందని ఆరోపణ
- భద్రతా ఫీచర్లతో రాజముద్ర వేసి కొత్త పాస్‌బుక్కులు ఇస్తున్నామని వెల్లడి
- రికార్డులు ఫోర్జరీ చేసిన ఎమ్మెల్యేపై వైసీపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అంటూ ప్రశ్న



అమరావతి: పరీక్షలు అంటే ఏమిటో, రిజర్వేషన్లు అంటే ఏమిటో తెలియని వ్యక్తులు డీఎస్సీ నియామకాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం సిద్ధాంతంలో నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేశారని, తాము అధికారంలోకి వచ్చాక దాదాపు మిగతా 2 లో

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు 'ఇండియా' కూటమి డిమాండ్..

- ఢిల్లీ భేటీలో 5 కీలక నిర్ణయాలు!
- ఢిల్లీలో ముగిసిన ఇండియా కూటమి భేటీ
- 25 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరు
- సీజేఐకి లేఖ రాయాలని నిర్ణయం
- ఆగస్టులో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం
- పార్లమెంట్‌లో కలిసికట్టుగా పోరాడాలని నిర్ణయం

ఢిల్లీ: నీట్, సీబీఎస్ఈ పరీక్షల




వివాదాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని 'ఇండియా' కూటమి నేతలు డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ప్రతిపక్ష 'ఇండియా' కూటమి సమావేశం ముగిసిన అనంతరం మిగతా 2 లో

# భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు



రఘునాథపాలెం, జూన్ 8:లోకల్ గైడ్ :భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యుత్తమ నాణ్యతతో అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి రూ.97 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్టీఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చినట్లు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలో ఎత్తిపోతల పనులు చేపట్టామని, అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా పశు వైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించినట్లు చెప్పారు. పేదల్లో అత్యంత పేదలకు గృహ స్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉపకేంద్ర స్థాయి లో పశు వైద్యశాల భవనం వి.వి.పాలెంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని, పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా పశు వైద్యశాలకు పరిసర ఐదు, ఆరు జిల్లాల్లో మంచి గుర్తింపు ఉందని, కొన్ని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అవసరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు భూమి వినియోగం సమర్థవంతంగా ఉండాలని సూచించారు. పాఠశాలల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాల్లో లేదా వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను మరమ్మతులు చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, సర్పంచ్ కాపా ఆదినారాయణ, ఉప సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్, ఆత్మ చైర్మన్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# అధికారుల నిర్లక్ష్యంతో మాగనూర్ లో నీటి ఎద్దడి వెంటనే పరిష్కరించాలి వి ఎఫ్ ఐ డిమాండ్



నారాయణపేట జూన్ 8: మండల కేంద్రమైన మాగనూరు గ్రామంలో మాగనూరు వాగు ఉన్నా అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు నీటి ఎద్దడికి గురికావడం సిగ్గుచేటుగా ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బాలరాజు అన్నారు గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ కాలంలో మరి ఇప్పుడున్న కాంగ్రెస్ పాలనలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ద్వారా నీటి కొరత ఏర్పడిందని అన్నారు.నేడు మాగనూరు గ్రామంలో దాదాపు అర్థగంట కూడా మంచినీటి సరఫరా గ్రామ ప్రజలకు అందజేయక పోవడం అధికారుల నిర్లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం మండిపడ్డారు. తాగడానికి ప్రధానమైన నీటినీ అందిం చకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యమని వాపోయారు. ప్రధానంగా మాగనూరు గ్రామంలో ఇప్పటివరకు కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడిన చరిత్ర లేదన్నారు. మొట్టమొదటిసారి అర్థగంట గంటసేపు మాత్రమే మంచి నీరు సరఫరా చేయడం ఈ అధికారుల వైఫల్యానికి నిదర్శనం అన్నారు.నీటి సరఫరా మూడు నుంచి నాలుగు గంటలు వరకు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మఱ ఇల్లు నిర్మాణం కొరకు నీటి సరఫరా టైమింగ్ పెంచాలని అదేవిధంగా గూడు లేని వారు ఇల్లు కొట్టుకోవడానికి కూడా నీరు సరిపోక నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. వెంటనే ఈ ప్రధాన సమస్య మాగనూరు గ్రామంలో నీటి సమస్యను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఈ సమ స్యను పెద్ద ఎత్తున కలెక్టర్ దాకా తీసుకోవడానికి కూడా వెనకాడ బొమనీ హెచ్చరించారు.సోమవారం జరిగిన మాగనూర్ ప్రత్యేక గ్రామసభ సందర్భంగా గ్రామ సభలో ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రం గ్రామ సర్పంచ్ జనర్థనమ్మ, పంచాయతీ సెక్రెటరీతిమ్మప్ప లకు అందజేశారు. ఈ కార్య క్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నరేష్ యాదవ్ అశోకు నరసింహ నయీం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి మంత్రిగా ఏడాది పూర్తి అభిమానుల ప్రత్యేక పూజలు

ఆలయ అభివృద్ధికి 10 లక్షల ప్రొసీడింగ్ అందజేత




నారాయణపేట జూన్ 8:రాష్ట్ర పాడి పరిశ్రమ,మత్స్య,క్రీడా యువజన శాఖ మంత్రి గా వాకిటి శ్రీహరి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మాగనూర్ మండల కేంద్రంలోనీశ్రీ లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం లో కార్యకర్త లు,అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి వారి కుటుంబ సభ్యులకు ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుని కోరుకున్నారు.

**ప్రొసీడింగ్ అందజేత...**

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మాగనూరు మండల కేంద్రం లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కోనేరు మరమ్మా తుల కోసం మంజూరైనా 10 లక్షల రూపాయలు ప్రొసీ డింగ్ ను సర్పంచ్ శ్రీమతి జనార్ధనమ్మ, దేవస్థాన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అందజేశారు,ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పెద్దింటి రాజు,మక్తల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, మాజీ సర్పంచ్ రాజు నాయకులు శివరాం రెడ్డి,ముష్టి లక్ష్మన్న, వాకిటి శ్రీనివాస్, ఉజ్జల్లి కృష్ణయ్య, ఉదయ్ కుమార్, దండు సత్య నారాయణ,రాఘవ రెడ్డి,వేణుగోపాల్,గోవర్ధన్ గౌడ్, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి టీడీపీ



నారాయణపేట జూన్ 8: నల్గొండ జిల్లా హైదరాబాదు రోడ్డున ఉన్న తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరా మారావు విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను పట్టు కొని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.వారు విలేకరులతో మాటాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీ పార్టీని స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజ్యాధి కారంలో భాగస్వాములను చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇటువంటి నాయకుని విగ్రహానికి నిప్పు పెట్టడం చాలా దారుణం అన్నారు. దుండగులను పట్టుకుని ఇటువంటి పని చేయకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ ,దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప ,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'శీనన్న వచ్చాకే దశాబ్దాల అభివృద్ధి సాధ్యమైంది'

- పొన్నేకల్‌కు దక్కిన ప్రాధాన్యతను గుర్తించే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాం

- ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణయాలే మమ్మల్ని కదిలించాయి

- వివిధ పార్టీల నుంచి తరలివచ్చి.. స్వచ్ఛందంగా చేరిన వారి స్పష్టీకరణ

- తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో హస్తం కండువా కప్పుకున్న 50 కుటుంబాలు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : దశాబ్దాలుగా మా ప్రాంతంలో జరగని అభివృద్ధి.. మంత్రి పొంగులేటి శీనన్న వచ్చిన తర్వాతే కళ్లముందు సాక్షాత్కరిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు ప్రాధాన్యత ఇవ్వడం, మా పొన్నేకల్ గ్రామంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మిస్తుండటమే ఇందుకు నిదర్శనం. మా గ్రామానికి, మా ప్రాంతానికి మంత్రి పొంగులేటి ఇస్తున్న ఈ ప్రత్యేక ప్రాధాన్యతను గుర్తించే మేమంతా కాంగ్రెస్ బాట పట్టామని పార్టీలో చేరిన పలువురు నేతలు పేర్కొన్నారు.సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం వేదికగా ఖమ్మం రూరల్ మండలంలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్, సీపీఎం సహా వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమానికి, పొంగులేటి అభివృద్ధి మంత్రానికి ఆకర్షితులై పార్టీలో చేరారు. క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నేకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ చేరికల ప్రక్రియ విజయవంతంగా సాగింది.

**- తరలివచ్చిన కుటుంబాలు..**

కాంగ్రెస్ గూటికి చేరిన వారిలో రాయల సైదులు, మారపొంగు నరేష్, సిరిపల్లి లక్ష్మయ్య, గార్లపాటి ఉపేందర్, వరగాని ఉపేందర్ కుటుంబాలతో పాటు సుమారు 50 కుటుంబాల వారు ఉన్నారు. దశాబ్దాల వెనుకబాటుకు పొంగులేటి చొరవతోనే మోక్షం లభిస్తుందని నమ్మి, తమ గ్రామాభివృద్ధి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ముత్యం చిన్ని కృష్ణారావు, ఖమ్మం రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, పొన్నేకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రవి, లింగా శ్రీనివాస్, గునిగంటి రమేష్, తేళ్లపూడి శ్రీనివాస్, వరగాని శ్రీనివాస్, కోట వెంకటేశ్వర్లు, పొన్నేకంటి ఉపేందర్, పెద్దపొంగు ఉపేందర్, మోరు రమేష్, మురకొండ వెంకటేశ్వర్లు, వరగాని నాగేశ్వరరావు, బొడ్డు హనుమంతు, కొత్తా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేట కలెక్టరేట్ ప్రజావాణికి 26 .ఫిర్యాదులు.



నారాయణపేట జూన్ 8: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యా దులను సత్వరమే పరిష్క రించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వర గా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించా రు.ఈ కార్యక్ర మంలో ,వివిధ శాఖల అధి కారులు పాల్గొ న్నారు.

# మక్తల్ లో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



నారాయణపేట జూన్ 8:తెలంగాణ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవ ర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి గా వాకిటి శ్రీహరి పదవీ బాధ్యతలు చేపట్టి దిగ్విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమ వారం సంబరాలు జరుపు కున్నారు.స్థానిక పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకిటి శ్రీహరి గఅభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 11 నుండి పీడీఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు




నారాయణపేట జూన్ 8: పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 11 నుంచి14 వరకు

ఉట్కూర్ మండలం బిజ్వార్ లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్ తెలిపారు.సోమవారం ఆయన ఉట్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల బలో పేతం, సమకాలీన రాజకీ య-సామాజిక పరిస్థితులపై అవగాహన పెంపొందిం చడం, విద్యార్థి నాయకత్వా న్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నామని ఆయన పేర్కొ న్నారు.దేశంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయ కుండా, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇవ్వడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ శిక్షణ తరగతుల్లో ప్రముఖ ప్రజాస్వామ్య వాదులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, సామాజిక విశ్లేషకులు పాల్గొని వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. చర్చలు, గ్రూప్ స్టడీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల పంచుకోవడం వంటి కార్యక్ర మాలు కూడా నిర్వహించను న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా నాయకులు రమేష్, ఆకాష్,కార్తీక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా టీ. మల్లికార్జున్ బాధ్యతల స్వీకరణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 8:సిద్దిపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్ (ఎఫ్ఏసీ)గా టీ. మల్లికార్జున్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో ఆయనకు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాస్ పూలమొక్కను అందజేసి నూతన కమిషనర్‌కు స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించడం, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృగశిర కార్తె సందర్భంగా రైతులకు ప్రముఖ కాంగ్రెస్ యూత్ నాయకుడు..మిరియాల ప్రీతం శుభాకాంక్షలు

–వానమ్మకు స్వాగతం పలుకుతూ పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్ష





సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మృగశిర కార్తె సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ యూత్ నాయకుడు మిరియాల ప్రీతం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది రుతుపవనాలు సమృద్ధిగా కురిసి రైతుల జీవితాలలో సిరిసంపదలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ..మృగశిర కార్తెను తెలుగు రాష్ట్రాల రైతులు వ్యవసాయ పనుల ప్రారంభానికి శుభప్రదమైన కాలంగా భావిస్తారని అన్నారు. ఈ సమయంలో కురిసే వర్షాలు ఖరీఫ్ పంటల సాగుకు ఎంతో కీలకమని పేర్కొన్నారు."పుడమి పులకరించింది తొలకరి పలకరింపుతో..రైతు ఆశలన్నీ ఆకాశం వైపే ఉంటాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండిపోవాలి. పంటలు బాగా పండి రైతన్నలు ఆనందంగా ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. మృగశిర కార్తె రైతులకు కొత్త ఆశలు, కొత్త ఉత్సాహాన్ని అందించే పవిత్రమైన సమయమని పేర్కొన్నారు. వ్యవసాయమే దేశానికి వెన్నెముక అని, అన్నదాతల శ్రమ ఫలించి ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని కోరారు. రుతుపవనాలు రైతులకు బాసటగా నిలిచి, పంటలు సమృద్ధిగా దిగుబడినిచ్చి వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని రైతులందరికీ మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతాంగం ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని మిరియాల ప్రీతం కోరారు.భాషను మరింత పత్రికా శైలిలో సవరించి, కొంచెం ప్రభావవంతంగా రూపొందించాను.

# ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ) పార్టీకి సైనికుడిలా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి....వెల్లడి






ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ లోని ఎం. కె నాయుడు హోటల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, అబ్బర్వర్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ, కేతూరి వెంకటేష్, షామీర్పేట్ రాజేష్ తో కలిసి బూత్ స్థాయి నాయకులకు ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఓటర్ల జాబితాల సవరణ జరిగే ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ఓట్లు వేసాం కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రేపు మన ఓటే జాబితాలో లేకుండా చేసే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు. పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల పేరుతో జరిగిన అవకతవకల కారణంగా ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో ఓడిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బి ఎల్ ఏ, ప్రతి బూత్ అధ్యక్షుడు ఓటు హక్కు పరిరక్షణ కోసం యోధుడిలా పనిచేయాలి అని కొండా మురళి పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత లేకపోవడంపై చేస్తున్న పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీ కోసమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొండా మురళి పేర్కొన్నారు. బి ఎల్ ఏ లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు.ఓటర్ల జాబితానే ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా కొండా మురళి పిలుపునిచ్చారు.

## ఎస్టీ నిరుద్యోగ యువతకు జూన్ 11న నైపుణ్యాభివృద్ధి అవగాహన, ప్రేరణా శిబిరం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్ 8:సిద్దిపేట జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఒకరోజు నైపుణ్యాభివృద్ధి అవగాహన మరియు ప్రేరణా (మోటివేషనల్) శిబిరాన్ని ఈ నెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి బి. వెంకటేష్ తెలిపారు.ఈ శిబిరం సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. జిల్లాలోని 33 మంది ఎస్టీ నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను పరిచయం చేయడం శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు.కార్యక్రమంలో వివిధ నైపుణ్య శిక్షణ సంస్థల ప్రతినిధులు, మోటివేషనల్ కౌన్సిలర్లు పాల్గొని యువతకు మార్గనిర్దేశం చేయనున్నారు. భారత వ్యవసాయ నైపుణ్య మండలి, అగ్రికల్చరల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్, బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ , టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ , ఎన్ఐ-ఎంఎస్ఎంఈ (టీఐ-మీవీజు) సంస్థలు పాల్గొని తమ శిక్షణా కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు, ప్లేస్‌మెంట్ వివరాలను తెలియజేయనున్నాయి.సిద్దిపేట జిల్లా పరిధిలోని అర్హత కలిగిన ఎస్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిబిరంలో పాల్గొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి బి. వెంకటేష్ కోరారు.

## స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్ ను కూడా చేర్చి 2% రిజర్వేషన్లను అమలు చేయాలి

తెలంగాణజనరల్ సెక్రటరీ గాడిపల్లి ప్రశాంత్....వెల్లడి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):జీవో నెం.74 ఆధారంగా క్రీడా విభాగంలో జీవో నెం. 5 ప్రకారం పారా క్రీడాకారులకు 2% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి'తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రూప్స్, ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో జీవో నెం.74 ప్రకారం పారా క్రీడాకారులకు కల్పించాల్సిన 2 శాతం రిజర్వేషన్లు ఇప్పటివరకు సమర్థవంతంగా అమలు కాలేదు అన్నారు. దీని కారణంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రతిభ కనబరిచిన అనేక మంది దివ్యాంగ క్రీడాకారులు విద్య, ఉద్యోగ, ఉపాధి ఆర్థిక క రంగాలలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాము. 2023 సం,,లో గౌరవ హైకోర్టు జీవో నెం.74 ప్రకారం స్పోర్ట్స్ కోటాలో పారా స్పోర్ట్స్ ను కూడా చేర్చి 2% రిజర్వేషన్లను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు చేయలేదు అన్నారు. అలాగే, 2025 నూతన క్రీడా విధానం అమలులోకి వచ్చే దాదాపు పది నెలలు గడుస్తున్నప్పటికీ, పారా క్రీడాకారుల సంక్షేమం ఉద్యోగ అవకాశాలపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం పారా క్రీడాకారుల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ఏఈఈ ఉద్యోగ నోటిఫికేషన్ లో మా దివ్యంగా క్రీడాకారులకు త్రీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇట్టి నోటిఫికేషన్లను నిలిపివేయాలని మనవి చేస్తూ అదేవిధంగా, పారిస్ పారాలింపిక్స్లో టి-20 విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించిన అర్జున అవార్డు గ్రహీత జీవంజి దీప్తి కి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన గ్రూప్-2 ఉద్యోగ నియామకం. 500 గజాల ఇంటి స్థలము రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అమలు కాకపోవడం విచారకరం. జీవో నెం.74 అమలు కాకపోవడం వల్ల టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియలో కూడా పారా క్రీడాకారులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో గ్రూప్-1 కేటగిరిలో పారా స్పోర్ట్స్ రిజర్వేషన్ కింద నిలిపివేయబడిన ఒక పోస్టును దివ్యాంగ క్రీడాకారులకు కేటాయించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ప్రెస్ మీట్ లో పాల్గొన్న పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రటరీ గాడిపల్లి ప్రశాంత్, గౌతమ్ యాదవ్, దూడల శ్రీనివాస్,వక్కల రాజు,భాను ప్రసాద్,నితీష్, ప్రవీణ్, అబ్దుల్, శివ,రమాదేవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



లోకల్ గైడ్' ఖమ్మం' ... రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డినిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లులు విడుదలరాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకూసుమంచి మండలంలోని



రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేకూసుమంచి,ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు.రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు.అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి




మిడ్జిల్ జూన్ 8(లోకల్ గైడ్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మసిగుండ్లపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, సహాయ సహకారాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోద శ్రీశైలం యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి, రాజేష్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ



లోకల్ గైడ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ మేనేజర్ పట్నం ప్రతాప్ శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా,/రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని పట్నం ప్రతాప్ రైతాంగాన్ని కోరారు.కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని పట్నం ప్రతాప్ శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## టేకు లగూడెం లో ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామ సభ.



వాజేడు లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ శాఖల నుండి అధికారులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ నుంచి గ్రామ సభలో ఈ వర్షాకాలంలో వచ్చే తరుణ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహనపర్చుట ముఖ్యంగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధుల గురించి నివారణ చర్యల గురించి ప్రజలకు తెలియజేయడం అలాగే కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ వలన అత్యధికంగా ఆర్థికంగాను ప్రాణ నష్టం జరుగుతుంది.కాబట్టి ప్రజల భాగస్వామ్యంతో ఈ వ్యాధులను అరికట్టవచ్చని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది గ్రామంలోని యువత మహిళా సంఘాలు పెద్దలు అందరూ సమన్వయంతో భాగస్వాములై ఈ వ్యాధులను దూరం చేయడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి ఒక్కరు నడుము కట్టాలని తెలియజేయడం



జరిగినది నీటి కాలుష్యం వలన కూడా నీటి కలుషితం వలన కూడా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సురక్షితమైన త్రాగునీటిని తాగాలని లేని ఎడల కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ ఎమ్.డీ వాజిదు, ఎమ్ ఏ ఓ,మరియు ఇతర శాఖలతోపాటు పంచాయతీ కార్యదర్శి టి సుదర్శన్,వైద్య ఆరోగ్య శాఖ నుంచి పి వేణుగోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ తిరుపతి ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గుండ్ల తాండలో ప్రత్యేక గ్రామసభనిర్వహణ



మిడ్జిల్ జూన్ 8(లోకల్ గైడ్ ):పెద్ద గుండ్ల తాండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక గ్రామసభను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గౌరవ సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ గ్రామసభలో వర్షాకాలానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించడం, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలుగు రకాల చెత్త డబ్బాల వినియోగంపై అవగాహన కల్పించడం, తాగునీటి సరఫరా మరియు సమస్యల పరిష్కారం,వనమహోత్సవ కార్యక్రమాన్నివిజయవంతం చేయడం, రోజువారీ పారిశుద్ధ్య పనుల సమీక్ష, వీధి దీపాల మరమ్మతులు మరియు కొత్త దీపాల కొనుగోలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇతర గ్రామాభివృద్ధి అంశాలపై కూడా సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ప్రత్యేక గ్రామసభకు డిప్యూటీ సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.గ్రామాభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందించి గ్రామసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీనునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శైలజ దానియల్ అంగన్వాడీ టీచర్ మాధవి ఆశ వర్కర్ సుగుణ స్కూల్ టీచర్ ఇవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విలియం మూన్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన.

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో రూ.85 లక్షలతో పనులకు శ్రీకారం.

- డివిఎంసి అధ్యక్షుడు కందనెల్లి కిరణ్.




లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని విలియం మూన్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బిషప్ సిమోన్ హాజరయ్యారు. ఈ క్రమంలో డివిఎంసి సభ్యుడు కిరణ్, కొట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అయ్యగాళ్ల భీమయ్య, డీఎస్ జనార్ధన్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... విలియం మూన్ పాఠశాల ఆస్తుల సంరక్షణతో పాటు పాఠశాలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం గతంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పాఠశాలకు రక్షణ కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరమని వివరించగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు.ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.85 లక్షల నిధులను ఎమ్మెల్యే విడతల వారీగా మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే పాఠశాల ఆస్తులకు భద్రత కల్పించడంతో పాటు విద్యార్థులకు సురక్షిత వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో కూడా సహకారం అందించాలని ప్రజాప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమంలో తాండూర్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ అంకిత్ అనురాగ్, జోవెల్, పంచాయతీరాజ్ డీఈ నాగభూషణం, ఏఈ నందిని, క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు ముగ్గురు నిందితుల అరెస్ట్ డీఎస్పీ లింగయ్య



నారాయణపేట జూన్ 8:నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి ముగ్గు రు నిందితులను అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ శ్రీ నల్లపు లింగయ్య ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు.తేదీ 03.06.2026న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మరికల్ మండల కేంద్రానికి చెందిన బోడి రాజు (44)ను నిందితులు అల్లెం నాగరాజు, సిరిగిరి భాను ప్రకాష్, ఆనంపల్లి భాస్కర్‌లు ముందస్తు పథకం ప్రకారం తమ వెంట తీసుకెళ్లారు.మృతుడు బోడి రాజు పేరుపై సుమారు రూ.50 లక్షల విలువైన జీవిత బీమా (ఇన్సూరెన్స్) పాలసీ ఉండటంతో, ఆ డబ్బును పొందాలనే ఉద్దేశంతో నిందితులు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పథకం ప్రకారం మృతుడికి అధికంగా మద్యం తాగించి సామన్‌పల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ కట్టెలు మరియు రాళ్లతో దాడి చేసి హత్య చేశారు.అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా గాయపడిన బోడి రాజును భాను ప్రకాష్‌కు చెందిన కారులో హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.తదుపరి నిందితులు మృతుడి కుటుం బ సభ్యులకు ఫోన్ చేసి, దండు చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ మర ణించినట్లు తప్పుడు సమాచారం అందించారు. ఈ మేరకు తేదీ 04.06.2026న మృతుడి కుటుంబ సభ్యులు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాద మరణంగా ఫిర్యాదు చేశారు.దర్యాప్తులో భాగంగా మక్తల్ ఎస్సై రాజు వాహన దారుడైన సిరిగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, దండు చౌరస్తా వద్ద ఎటు వంటి రోడ్డు ప్రమాదం జర గలేదని తేలింది. దీంతో నిందితులను లోతుగా విచా రించగా హత్య కుట్ర వెలుగు లోకి వచ్చింది.దర్యాప్తులో భాగంగా అట్టి కారు డ్రైవర్ భాను ప్రకాష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా హత్య చేసింది తమే అని అంగీకరిం చడం జరిగింది.వారి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఒక కియా సోనెట్ కారు 5543ఆయుధంగా ఉపయోగించిన రాయి, కట్టే ందితుల వివరాలు1:అల్లెం నాగరాజు వయస్సు:33, ఎ 2:భాను ప్రకాష్ వయస్సు: 26 గుడిగండ్ల గ్రామం, 3:ఆనంపల్లి భాస్కర్ వయస్సు 30 కులం: ఆనంపల్లి మరణించిన వ్యక్తిబోడి రాజు వయస్సు: 44 ముదిరాజ్,ఈ కేసులో అల్లెం నాగరాజు (33), సిరిగిరి భాను ప్రకాష్ (26), ఆనంపల్లి భాస్కర్ (30)లను అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.కేసును వేగంగా ఛేదించి వాస్తవాలను వెలికితీసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై రాజు, ఎ ఎస్సై శంకరయ్య కానిస్టేబుల్ అశోక్, నరేష్, శ్రీకాంత్ దర్యాప్తు బృందంలోని పోలీసు అధికారులను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థతో ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా -- ఎస్‌ఈ వెల్లడి

:ఖమ్మం :లోకల్ గైడ్ :వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు తెలిపారు. ఏదైనా ఒక సబ్‌స్టేషన్ , లైన్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినా , ప్రకృతి వైపరీత్యాలు, గాలివానలు, వరదలు, అత్యవసర మరమ్మతులు లేదా ఇతర సాంకేతిక కారణాల వలన ఏర్పడే విద్యుత్ అంతరాయాలను నివారించడానికి వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఆధునిక ఇంటర్‌లింక్ లైన్ (అనుసంధాన) వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.


### అసలు ఏమిటి ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థ?

సాధారణంగా ఒక విద్యుత్ లైన్‌లో లోపం ఏర్పడితే ఆ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అయితే ఇంటర్‌లింక్ లైన్ వ్యవస్థ ద్వారా ఒక 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మరో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌తో, ఒక 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సమీపంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌తో, అలాగే ఒక 33 కేవీ లైన్‌ను మరో 33 కేవీ లైన్‌తో అనుసంధానం చేయడం జరుగుతుంది.దీని ఫలితంగా ఒక మార్గంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భంలో వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్‌ను సరఫరా చేయగలుగుతారు. దీంతో వినియోగదారులకు విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో కూడా నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగుతుంది.

### సర్కిల్‌లో సాధించిన పురోగతి:

### సర్కిల్ పరిధిలోని 23

33/11 కేవీ సబ్‌స్టేషన్లలో ఇంటర్‌లింకింగ్ లైన్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ వ్యవస్థ అమలుతో మధిర.., బోనకల్., నాగులవంచ., మంచుకొండ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయాలు తగ్గాయని వివరించారు.



### అదేవిధంగా 3

33 కేవీ లైన్ల మధ్య కూడా ఇంటర్‌లింకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీనివల్ల విద్యుత్ సరఫరాలో మరింత స్థిరత్వం సాధించగలిగామని పేర్కొన్నారు.ఈ ఇంటర్‌లింక్ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, ఏదైనా లైన్‌లో లోపం ఏర్పడినప్పుడు లేదా నిర్వహణ పనులు చేపట్టాల్సిన సందర్భంలో ప్రత్యామ్నాయ మార్గం ద్వారా విద్యుత్‌ను కొనసాగిస్తూ మరమ్మతులు సులభంగా నిర్వహించగలుగుతు న్నామని తెలిపారు.మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ వ్యవస్థను విస్తరించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దశలవారీగా అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

# నీట్-2026 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్....వెల్లడి.



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్-2026 (చీజుజు-ఖ+) ప్రవేశ పరీక్షలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన పరీక్ష అని, అందువల్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, తగిన బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గదర్శకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.పరీక్ష నిర్వహణలో పాల్గొనే కేంద్ర నిర్వాహకులు, ఇన్విజిలేటర్లకు మార్గదర్శకాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పరీక్ష గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియలో నిర్దేశిత నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్, నోడల్ అధికారి బిక్షపతి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి గౌరీశంకర్, ఈడీఎం శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహారించుకోవాలి . ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మడిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . జూన్ 8 . (లోకల్ గైడ్). పెంచిన గ్యాస్, పెట్రోల్ ,డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నల్గొండ పట్టణంలోని ఒకటో డివిజన్ పానగల్లులో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మమాట్లాడుతూ ఐదు రాష్ట్రాల లో ఎన్నికలు అయిపోగానే ప్రపంచంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని మనదేశంలో గ్యాస్,పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. గ్యాస్,పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుట వలన నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని గత మార్చి నెలలో 60 రూపాయలు గ్యాస్ ధరలను పెంచి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా మరొకసారి గ్యాస్ ధరలను 29 రూపాయలు పెంచింది. పెట్రోల్ డీజిల్ ధరలు ఇప్పటికీ నాలుగు సార్లు పెంచి సామాన్యులను మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందిఅన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 460 రూపాయలు నా గ్యాస్ ధరను 1030 రూపాయలు పెంచి పేద ప్రజలను గ్యాస్ కు దూరం చేస్తుంది.కేంద్ర ప్రభుత్వం బేషరతుగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించుకోకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి పార్లమెంటును సైతం స్తంభింప చేసి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు మళ్లీ పెరుగుతాయని వార్తలు వస్తున్నాయి ప్రజలంతా ఆలోచించాలి ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు విస్తృతంగా రోడ్లమీద రావాలని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం నడుపుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ, కమిటీ సభ్యురాలు గోగులబుజ్జమ్మ, గుండగోని సైదమ్మ, మైసమ్మ, దేవకమ్మ, లక్ష్మమ్మ, అంజమ్మ, పార్వతమ్మ, సుస్మిత, ముత్తమ్మ, కలమ్మ, పీ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి లాంగ్ పెండింగ్ కేసులను క్లియర్ చేయాలి

డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్



నారాయణపేట జూన్ 8:నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలని డీఎస్పీ లు మహేష్, లింగయ్య సూచించారు.సోమవారం ఆ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో లాంగ్ పెండింగ్ కేసులు వెంటనే క్లియర్ చేయాలని, కేసుల దర్యాప్తు నాణ్యత, నేరల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ లు మాట్లాడుతూ... ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సి ఐ లు భగవంత్ రెడ్డి, సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి నవీద్, రాజు, అశోక్ బాబు, రాజు, బాలరాజు, రమేష్, రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం, నరేష్, సునీత, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.....వెల్లడి



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):అప్పగించిన విధులను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. ఏఆర్ఎస్ఐ నుంచి ఆర్ఎస్ఐగా పదోన్నతి పొందిన ఏ. కుమార స్వామి సోమవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన భుజాలపై పదోన్నతి చిహ్నాన్ని సీపీ అలంకరించారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీగా ఉంటూ, ఉన్నతాధికారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 8మంది ఇన్స్ స్పెక్టర్ల బదిలీవరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీఆర్లో విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది ఇన్స్పెక్టర్లకు వివిధ విభాగాలకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కె. ప్రవీణ్ కుమార్ హనుమకొండ ట్రాఫిక్, సుబ్బారెడ్డి టాస్క్ ఫోర్స్, దేవేందర్ టాస్క్ ఫోర్స్, దామోదర్ రెడ్డి సి సి ఆర్ బి, చేరాలు ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్, ఓ. రమేష్-ూఎఖ, ఏ. ప్రవీణ్ కుమార్ పి సి ఆర్, కమాండ్ కంట్రోల్ అదనపు బాధ్యతలు అప్పగించడమైందని తెలియజేశారు.

# ప్రజా వాణిలో పిర్యాదులను స్వీకరించిన సీపీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం శాంతి భద్రతలకు సంబందించి ప్రజలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను



కలుసుకొని ఫిర్యాదులను అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సంబదించిన పోలీస్ అధికారులకు ఫోన్ చేసి క్షేత్ర స్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి భాదితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అదేశించారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది సైతం శాఖ పరమైన సమస్యలపై సీపీ ని కలుసుకొని వివరించడం తో పాటు వినతి పత్రాన్ని అందజేశారు.

# డాట్‌నెట్ డెవలపర్ల నియామకానికి గీతం ఆహ్వానం -జూన్ 13, 14 తేదీలలో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు




పఠాన్ చేరు, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలోని అధునాతన సాంకేతిక పరిష్కారాల కేంద్రం (సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ - క్యాట్స్) అనుభవజ్ఞులైన డాట్‌నెట్ డెవలపర్ల నియామకానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఆసక్తి గల అభ్యర్థుల కోసం జూన్ 13, 14 తేదీలలో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించను న్నట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అమలు రంగాలలో మూడు నుంచి ఇరవై సంవత్సరాల అనుభవం కలిగిన ప్రతిభావంతులైన నిపుణులను నియమించనున్నట్లు తెలిపింది. అభ్యర్థులకు ఏఎస్పీ డాట్‌నెట్, ఎంవీసీ, డాట్‌నెట్ కోర్, వెబ్ అనువర్తన ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌లు (వెబ్ ఏపీఐలు), ఎస్క్యూఎల్ సర్వర్ డేటాబేస్ సాంకేతికతలపై పటిష్టమైన అవగాహన ఉండాలని సూచించింది. దరఖాస్తుదారులు కంప్యూటర్ సైన్స్, సమాచార సాంకేతికత లేదా సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొంది. విద్యా సాంకేతికత (ఎడ్‌టెక్) లేదా ఆరోగ్య సంరక్షణ సమాచార సాంకేతిక వ్యవస్థలలో అనుభవం ఉన్న వారికి అదనపు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అభ్యర్థుల అనుభవం, సాంకేతిక నైపుణ్యాలు, బాధ్యతల స్థాయిని బట్టి వార్షిక వేతన ప్యాకేజీ రూ.3.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు, అవసరమైతే అంతకంటే ఎక్కువగా కూడా ఉండవచ్చని తెలిపింది. అసాధారణ ప్రతిభ కనబరిచే అభ్యర్థులకు ప్రత్యేక వేతన ప్యాకేజీలు అందించనున్నట్లు పేర్కొంది. ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పొందుపరిచిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా గీతం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు చేసుకోవచ్చని వివరించింది. సాంకేతిక రంగంలో అత్యుత్తమ ప్రతిభను ఆకర్షించి, క్యాట్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామక కార్యక్రమాన్ని చేపట్టినట్లు గీతం విశ్వవిద్యాలయం వెల్లడించింది.గమనిక: వెబ్‌సైట్ పేరు: ళిగీతం విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌రి

# ప్రపంచ మహాసముద్ర దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

-సముద్రాలను కాపాడటమంటే మానవాళి భవిష్యత్తును కాపాడటమే..ఆచార్య పి శ్రీనివాస్



శేరిలింగంపల్లి, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రపంచ మహాసముద్ర దినోత్సవం సందర్భంగా తారానగర్‌లోని విద్యానికేతన్ మోడల్ హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ రామాచారి అధ్యక్షత వహించగా, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ అండ్ ఎట్మాస్ఫియర్ సైన్సెస్ విభాగ ఆచార్యులు పి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య పి.శ్రీనివాస్ మాట్లాడుతూ..భూమి ఉపరితలంలో 71 శాతం భాగాన్ని ఆక్రమించిన సముద్రాలు వాతావరణ సమతుల్యత, జీవవైవిధ్య పరిరక్షణ, ఆక్సిజన్ ఉత్పత్తి, కోట్లాది ప్రజల జీవనాధారానికి కీలకమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ఈ ఏడాది ప్రపంచ మహాసముద్ర దినోత్సవ నినాదం "మనకు తెలిసిన ప్రపంచానికి మించి, మన సముద్రంతో కొత్త సంబంధం: పునఃసమీక్షించడం" అని పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామిక రసాయనాలు, చమురు లీకేజీలు, మురుగునీరు వంటి కాలుష్య కారకాలు సముద్ర జీవవ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సముద్ర పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా తనవంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డంగి పేరుతో గుట్టను గుల్ల చేస్తున్న మట్టి మాఫియా

భగ్గుమన్న గుట్టకిందగుంపు గ్రామస్థులు

గ్రామస్థులకు అండగా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 8 :గిడ్డంగి కడతామంటూ గంగదేవి గుట్టను గుంట నక్కల్లా తవ్వేస్తున్న కాంట్రాక్టర్ ఆగడాలపై గుట్టకిందగుంపు గ్రామస్థులు ఆదివారం విరుచుకుపడ్డారు.పట్టపగలే జేసీబీలతో గుట్టను పీకి మట్టిని అమ్ముకుంటుంటే అధికారులు నిద్రపోతున్నారా అంటూ నిప్పులు చెరిగారు. అనుమతులు లేవు, ఆపేవారు లేరు.గిడ్డంగి పేరు చెప్పి ఎన్నో ఏండ్ల తరబడి వస్తున్న మా ఊరి ప్రకృతి సంపదను, కులాదైవాన్ని దోచేస్తున్నారు అని గ్రామస్థులు మండిపడ్డారు.పచ్చని గంగదేవి గుట్టను నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని,మట్టి దందాను వెంటనే ఆపకపోతే తహసిల్దార్ ఆఫీస్ ముందు బైఠాయించి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గ్రామస్థుల ఆగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు."ఇది కాంట్రాక్టర్ మట్టి దోపిడీ.అనుమతి లేని తవ్వకాలతో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి కొడుతూ, సహజ సిద్ధమైన గుట్టను సర్వనాశనం చేస్తున్నారు.ఇది అన్యాయం, అక్రమం" అని ఆయన ధ్వజమెత్తారు."అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. మట్టి తోలకం ఆపకపోతే ఎంతటి పోరాటానికైనా మేము సిద్ధం"అని గ్రామస్థులు , నాయకులు తేల్చి చెప్పారు.

# మృగశిర కార్తె సందర్భంగా రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపిన

-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్

-సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్ష



సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మృగశిర కార్తె సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి డివిజన్ నేత పొట్ట నరేందర్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైతాంగ జీవన విధానంలో మృగశిర కార్తెకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. తొలకరి జల్లుల పలకరింపుతో పుడమి పులకరించిందని, ఈ వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అన్నదాతల కష్టానికి తగిన ఫలితం దక్కి, పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. వ్యవసాయమే దేశానికి వెన్నెముక అని, రైతు సంక్షేమం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ప్రకృతి అనుకూలించి ఈ ఏడాది వ్యవసాయ సీజన్ విజయవంతం కావాలని, ప్రతి రైతు కుటుంబంలో సిరిసంపదలు నిండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేస్తూ పచ్చని పంట పొలాలతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొట్ట నరేందర్ యాదవ్ ఆకాంక్షించారు.

# కేపీహెచ్‌బీ ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై అభ్యంతరకర బ్యానర్లు ఏర్పాటు చేసిన ఆరుగురు నిందితుల అరెస్ట్

-బీజేపీ, ఎంపీ ఈటల రాజేందర్ ప్రతిష్ఠ దెబ్బతీయాలనే ఉద్దేశంతో చర్యలు..కేపీహెచ్‌బీ పోలీసులు



హైదరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేపీహెచ్‌బీ ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ), పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పై అసత్య, అభ్యంతరకర, పరువునష్టం కలిగించే అంశాలతో కూడిన అనధికారిక బ్యానర్లను ఏర్పాటు చేసిన ఆరుగురు నిందితులను కేపీహెచ్‌బీ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ప్రజలలో బీజేపీ పార్టీతో పాటు ఎంపీ ఈటల రాజేందర్ ప్రతిష్ఠ, గౌరవం, ప్రజాదరణను దెబ్బతీయాలనే దురుద్దేశంతో ఈ బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 714/2026గా కేసు నమోదు చేసి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 352, 353(2) కింద దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితులుగా జాన్యావుల రామకృష్ణ (51), గజుల రాకేష్ (34), సయ్యద్ ఖుద్రత్ అహ్మద్ (50), సయ్యద్ మెహరాజ్ (35), షేక్ కలీమ్ (31), నసీర్ ఉద్దీన్ అలియాస్ అఫ్రోజ్ (32)లను పోలీసులు గుర్తించారు. నిందితులు ఏ-3 నుంచి ఏ-6 వరకు ఉన్న వారిని జూన్ 6న అదుపులోకి తీసుకుని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయగా, ఏ-1, ఏ-2 నిందితులను జూన్ 7న అదుపులోకి తీసుకుని అదే సెక్షన్ కింద నోటీసులు అందజేశారు. కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితిరాజ్, పర్యవేక్షణలో కేపీహెచ్‌బీ డివిజన్ ఏసీపీ ఈ. రవి కిరణ్ రెడ్డి మార్గదర్శకత్వం లో, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బంది ప్రత్యేక కృషి చేసి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ అనధికారికంగా బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయడం, వ్యక్తులు లేదా రాజకీయ పార్టీల పరువుకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో వేగవంతమైన పట్టణాభివృద్ధి

-రూ.1,674.78 కోట్లతో మౌలిక సదుపాయాలు, విద్యా, సామాజిక ప్రాజెక్టులకు శ్రీకారం



సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ప్రభుత్వంలోని క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) పశ్చిమ, వాయువ్య హైదరాబాద్ ప్రాంతాలకు ప్రత్యేక పట్టణ పరిపాలన అందిస్తూ వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతోంది. 637 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 3 జోన్లు, 16 సర్కిళ్లు, 76 వార్డులతో సిఎంసి కార్యకలాపాలు కొనసాగిస్తోంది. భారతదేశంలోని ప్రముఖ ఐటీ కేంద్రంగా గుర్తింపు పొందిన సైబరాబాద్‌లో 1,500కు పైగా ఐటీ సంస్థలు, 9.29 లక్షలకుపైగా ఐటీ నిపుణులు, అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జిసిసిఎస్) ఉన్నాయి. ఈ నేపథ్యంలో పౌర సేవలు, మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను చేపడుతోంది. సిఎంసి ప్రధాన కార్యాలయం, ఫ్లైఓవర్లు, విద్యా ప్రాజెక్టులతో సమగ్ర అభివృద్ధి, మొత్తం రూ.1,674.78 కోట్ల వ్యయంతో 11 ప్రధాన ప్రాజెక్టులు అమలులోకి రానున్నాయి. సిఎంసి ఆధ్వర్యంలో రూ.999 కోట్లతో మూడు ప్రాజెక్టులు, హెచ్ఎమ్డీఏ ద్వారా రూ.461.38 కోట్లతో ఐదు ప్రాజెక్టులు, విద్యాశాఖ ఆధ్వర్యంలో రూ.200 కోట్ల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రోడ్లు అండ్ భవనాల శాఖ ద్వారా ఇతర పనులు చేపట్టనున్నారు. ఖానామెట్‌లో రూ.161 కోట్లతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శాశ్వత ప్రధాన కార్యాలయం సాంకేతిక ఆధారిత, పౌర స్నేహపూర్వక పరిపాలనా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. రూ.530 కోట్లతో మియాపూర్, ఆల్విన్ గ్రేడ్ సెపరేటర్, అండర్‌పాస్‌లు, రూ.308 కోట్లతో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అలాగే బాచుపల్లి ఫ్లైఓవర్, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్లు, మణికొండ పైప్‌లైన్ రోడ్, కొల్లూరు ఇంటర్‌చేంజ్ అప్రోచ్ ర్యాంపులు, ఓఆర్ఆర్ విస్తరణ వంటి హెచ్ఎమ్డీఏ ప్రాజెక్టులు ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచనున్నాయి. మాధాపూర్‌లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా మహిళల సాధికారత, నాణ్యమైన విద్య, సమగ్ర పట్టణాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

# వరి సాగులో సరికొత్త పరిరక్షణ, బోనస్ ఆదాయం!

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజావాణిలో 188 దరఖాస్తులు స్వీకరణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 08:ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అర్జీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని, ప్రజలు తిరిగి అదే సమస్యపై అర్జీలు పెట్టుకోవాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 188 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, ఎస్డీసీ వరలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏ డి ఎం సి ని తొలగించాలి.

### వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ మహిళ విభాగం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట పట్టణ మహిళా సమైక్యలో ప్రభుత్వ పోస్టును నామినేట్ పోస్టు లాగా నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏడీఎంసి నీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద కు కలిసి గ్రీవెన్ సెల్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల తో ప్రభుత్వ పోస్టు సైతం నోటిఫికేషన్ క్వాలిఫికేషన్ లేని వ్యక్తులకు రాజకీయ నామినేట్ పోస్టులాగా నియమించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర లో నర్సంపేట అంతర్భాగం కాదా, లేదా ప్రభుత్వ నిబంధనలు, ప్రత్యేక రాజ్యాంగం సపరేట్ గా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ డి ఎం సి ల బదిలీల లో భాగంగా మే 4 నా జనగామ నుండి నర్సంపేట కు బదిలీ అయి వచ్చిన ఏ బి ఎం సి ని జాయిన్ కాకుండా రాజకీయ వత్తిడి తెచ్చి వెనక్కి పంపడం వెనుక ఉన్న రహస్యం ఈదేనా నిన్నటిదాకా టిఎల్ఎఫ్ కు అధ్యక్షురాలుగా ఉన్న ఆమె రెండు సంవత్సరాల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) చేయకుండా మహాసభ జరపకుండా కనీసం ఓబి కార్యవర్గానికి తెలియపరచకుండా రాజీనామా చేసిన వ్యక్తి ఎలా అర్హురాలు అయితదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మెప్మా అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే సి డి ఎం ఏ వరకు కూడా వెళ్లి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ దోమ్మటి రమ్య, 14వ వార్డు కౌన్సిలర్ భూస శిరీష, మహిళ నాయకురాలు వడ్లకొండ సరూప తదితరులు పాల్గొన్నారు.


## వార్డు సభలతో ప్రజల వద్దకే పాలన స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం.

### మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.జూన్ 8. (లోకల్ గైడ్).రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేడు మూడవ విడతగా డివిజన్ నెంబర్లు 06, 07, 08, 09, 10, 18, 19, 20, 38, 39, 40 , 42లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించబడ్డాయి.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వార్డు స్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యంతో నగరాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడమే ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశ్యమని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర, ఎం.ఏ., బి.ఎడ్., తెలిపారు.వార్డు సభల సందర్భంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 , ఫోర్-వే వేస్ట్ సెగ్రిగేషన్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త మరియు ప్రత్యేక సంరక్షణ చెత్త గా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు.పరిశుభ్రమైన నగర నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు.అదేవిధంగా "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ చర్యలు, ఇంకుడు గుంతల ఏర్పాటు, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ యొక్క ప్రాముఖ్యతపై వివరించారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల పూడికతీత, మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి పారుదల వ్యవస్థల నిర్వహణ, నీటి నిల్వలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.నగరంలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల సంరక్షణ, రహదారుల అభివృద్ధి, హరితహారం, మొక్కల పెంపకం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సురక్షితమైన తాగునీటి వినియోగం అవసరమని తెలిపారు.వార్డు సభలలో ప్రజల నుండి తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీలు, రహదారులు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, వర్షపు నీటి పారుదల, ప్రజా సౌకర్యాలు మరియు ఇతర స్థానిక సమస్యలపై వినతులు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించారు.సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజల ఉద్యమంగా మార్చి, నగర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. రాబోయే చివరి విడత వార్డు సభలకు కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, శానిటరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి.శ్రీనివాస్ రావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్08 (లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ, నూతనంగా రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన వేం నరేందర్ రెడ్డి ని సోమవారం వారినివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, పీఆర్వో యం. కిరణ్మయి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి శాలువా కప్పి సత్కరించి, రాజ్యసభ సభ్యులుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

పర్యావరణాన్ని కాపాడితే నేరుగా రైతు ఖాతాల్లోకే కార్బన్ క్రెడిట్స్ నగదు బదిలీ

రైతు వేదికలో దేశ రాజధాని వ్యవసాయ శాస్త్రవేత్తల ప్రత్యక్ష అవగాహన సదస్సు




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : సాంప్రదాయ వరి సాగులో పెట్టుబడులు నానాటికీ పెరిగిపోతూ, సాగునీటి లభ్యత తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో అశ్వారావుపేట మండల వరి రైతులకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై మార్గదర్శకత్వం లభించింది. చేంజ్ అలయన్స్, డి బి ఆర్ సి, మరియు వరాహ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ఒక భారీ అవగాహన సదస్సును అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి విచ్చేసిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొని రైతులకు ప్రత్యక్షంగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రరావు రైతులు పర్యావరణాన్ని కాపాడుతూ లాభసాటి వ్యవసాయంతో అభివృద్ధి చెందాలని కోరారు. వరి సాగులో ఏ డబ్ల్యు డి విప్లవంప్రస్తుత రోజుల్లో నీటి కొరత, విపరీతమైన విద్యుత్ ఛార్జీల భారం రైతులకు పెద్ద సవాలుగా మారాయి. వీటికి దీటైన పరిష్కారంగా గ్రీన్ ప్యాడీ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రవేశపెట్టిన తడి-పొడి సాగు పద్ధతి వరి సాగులో సరికొత్త మార్పుకు నాంది పలకనుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ పద్ధతిని అవలంబించడం ద్వారా వరి దిగుబడి ఏమాత్రం తగ్గకుండానే, అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ పద్ధతి వలన ?30 శాతం నీటి పొదుపు సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే ఈ నూతన తడి-పొడి సాగు విధానంలో వరి సాగుకు అవసరమయ్యే నీటి వినియోగం దాదాపు 30 శాతం వరకు తగ్గుతుంది.? సాగు నీటి వినియోగం తగ్గడం వల్ల మోటార్ల వాడకం గణనీయంగా తగ్గుతుంది. దీనివల్ల కరెంట్ బిల్లులు ఆదా అవ్వడమే కాకుండా, మోటార్ల అరుగుదల ఖర్చులు తగ్గి పెట్టుబడి భారం తగ్గుతుంది.స్థిరమైన నాణ్యమైన దిగుబడి: శాస్త్రీయ పద్ధతుల ద్వారా తక్కువ నీటితోనే నాణ్యమైన, స్థిరమైన అత్యధిక వరి దిగుబడిని సాధించవచ్చని శాస్త్రవేత్తలు నిరూపించారు. ?రైతులకు లభించనున్న కార్బన్ క్రెడిట్స్ బోనస్! ఈ ప్రాజెక్టులోని అత్యంత ఆకర్షణీయమైన అంశమన్నారు. పర్యావరణ పరిరక్షణతో కూడిన అదనపు ఆదాయం.



తడి-పొడి సాగు పద్ధతి ద్వారా భూమి నుండి వాతావరణంలోకి విడుదలయ్యే ప్రమాదకర మిథేన్ ఉద్గారాలను 48 శాతం వరకు తగ్గించవచ్చు. ఇలా పర్యావరణాన్ని కాపాడుతూ వరి పండించే రైతులకు 'కార్బన్ క్రెడిట్స్' రూపంలో ప్రభుత్వం మరియు అంతర్జాతీయ సంస్థల నుండి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే అదనపు నగదు ప్రోత్సాహకం (బోనస్ ఆదాయం) అందుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.?అశ్వారావుపేట మండలంలోని వరి రైతులందరూ, ముఖ్యంగా ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలనుకునే ప్రతీ ఒక్క రైతు సోదరుడూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహక సంస్థలైన చేంజ్ అలయన్స్, డి.వి.ఆర్.సి మరియు వరాహ ప్రతినిధులు ఢిల్లీ వ్యవసాయ శాస్త్రవేత్త బాసబ్, ప్రతినిధులు అల్లాడి దేవకుమార్, హేమ, ఉమామహేశ్వరరావు, బాబ్జి, అఖిల్ మల్హోత్రా, ఆశిష్ లు పిలుపునిచ్చారు. రైతులు ఆధునిక సాంకేతికతను తెలుసుకొని, లాభాల బాట పట్టాలని కోరారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ప్రముఖ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కరుటూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, సుమన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుండి వరి రైతులు, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ నాగాంజలి, అశ్వారావుపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఏఈఓ సతీష్, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి శివ పాల్గొన్నారు. డి బి ఆర్ సి అశ్వారావుపేట, దమ్మపేట ఫీల్డ్ కోఆర్డినేటర్లు హనుమంతరావు, ఉదయరాఘవేంద్ర, గుళ్ళా రాంబాబు, వాడపల్లి రవిబాబు మరియు వందలాది మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శాస్త్రవేత్తలను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జోన్ 8. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను ఓర్పుగా విన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 43 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.భూమి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు, దాడులు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## వామపక్ష నేతల అరెస్టులకు ఎంసీపీఐ(యు) ఖండన

### దశరథ్ నాయక్, కృష్ణలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్



సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎంసీపీఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సీపీఎం శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కృష్ణలను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం ఉదయం నడిగడ్డ తండాలోని తన నివాసం వద్ద దశరథ్ నాయక్‌ను మియాపూర్ పోలీసులు, శాంతినగర్‌లోని తన ఇంటి వద్ద కృష్ణను చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని పఠాన్ చేరు పోలీస్ స్టేషన్ పరిధికి తరలించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ అరెస్టులను ఖండిస్తూ ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ నాయకులు మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, వై.రాంబాబు ప్రకటన విడుదల చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న వామపక్ష కార్యకర్తలపై ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శించడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రజాస్వామ్య హక్కును అణచివేయడానికి ఇలాంటి ముందస్తు అరెస్టులు చేయడం సరైన విధానం కాదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లే అవకాశం లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఈ అరెస్టులు జరిగాయని నాయకులు ఆరోపించారు. ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఇస్లావత్ దశరథ్ నాయక్, కృష్ణలను వెంటనే విడుదల చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడే కార్యకర్తలపై అక్రమ అరెస్టులు, నిర్బంధ చర్యలు నిలిపివేయాలని ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



లోకల్ గైడ్' కూసుమంచి " ఖమ్మం జిల్లావిద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుందికూసుమంచి మండల కేంద్రంలో ఈఆర్వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటికూసుమంచి, ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.నూతనంగా నిర్మించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడొద్దు.. పూర్తిస్థాయిలో వడ్ల కొనుగోలు చేస్తాం -- నగారి ప్రీతం



దుబ్బాక (లోకల్ గైడ్)జూన్ 08:దుబ్బాక మండలం మరియు మున్సిపల్ పరిధిలోని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, మిగిలి ఉన్న ధాన్యాన్ని మూడు నుంచి నాలుగు రోజుల్లోపు పూర్తిగా లిఫ్టింగ్ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి గారి ప్రీతం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రైస్ మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న నగారి ప్రీతంకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తదితరులు రైతుల ఇబ్బందులను వివరించారు.ఈ సందర్భంగా నగారి ప్రీతం మాట్లాడుతూ రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వడ్ల కొనుగోలు చేపడుతుందని తెలిపారు. రైతుల పంటకు గిట్టుబాటు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన తరలించేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.

## ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలం పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్...వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):కార్పొరేట్ దోపిడిని అరికట్టాలి,విపరీతంగా పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు కనీస అవసరాలు తీర్చుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) చట్టాన్ని చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. సోమవారం రోజున ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపుమేరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏకశిలా పార్క్ నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ అనుకూల విధానాల కారణంగా ప్రజలు రైతులు కార్మికులు, ఆదివాసీలు తీవ్రమైన సామాజిక ఆర్థిక, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు, మరోవైపు ఆకాశాన్నంటిన ధరలు, ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల ధరలు, ధనిక పేదల అంతరాలు, పారిశ్రామిక సంస్థలు మూతపడటం, వ్యవసాయ సంక్షోభం అలాగే పర్యావరణ పరిరక్షణ లేకపోవడం వల్ల అందరిని ప్రభావితం చేసే ప్రకృతి వైపరీత్యాలకు కారణం అవుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సంక్షేమాన్ని దేశ రక్షణను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన చేసి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. అందుకని సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహజవాయువు,ఎరువుల ధరల పెంపును ఉపసంహరించాలన్నారు. ప్రజలకు హాని కలిగించే అమెరికా వాణిజ్య ఒప్పందం నుండి వ్యవసాయ ఉత్పత్తులు పాడి ఉత్పత్తులు పండ్లు, కూరగాయలను మినహాయించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా కనీసం మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధమైన హోదా కల్పించి అంతకంటే తక్కువకు కొనుగోలు చేసే వారిపై కఠిన శిక్షలు విధించాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను, ధరల కమిషన్ను చట్టబద్ధమైన సంస్థగా మార్చాలన్నారు. కార్మికులను నియంతృత్వంగా దోచుకునే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి పాత చట్టాలను యధావిధిగా అమలు చేయాలని మహిళలపై పసిపిల్లలపై పెరుగుతున్న అఘాయిత్యాలను లైంగిక దాడులను అరికట్టి రాజకీయ సంబంధం లేకుండా దోషులను కఠినంగా శిక్షించాలి. నీట్ పేపర్ లీకేజీ సీబీఎస్ఈ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత కేంద్ర మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి విద్యార్థులకు వ్యవస్థపై నమ్రత కల్పించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమను, క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఇరాన్ వెనిజులా పై దాడులను దేశరదుగా ఖండించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద కి మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర నాయకులు మోర్తాల చందర్ రావు, గోనె కుమారస్వామి, సింగతి సాంబయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కనకం సంధ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ బాసిపాక రమేష్ అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ బల్సుకురి నర్సయ్య ఐతం నాగేష్ బిట్ల సమ్మయ్య పరిమళ గోవర్ధన్ రాజు జట్టి రాజు ఉదుత గణేష్ లతో పాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 2010 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తాండూరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2010సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమవారం16సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా బాల్య స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.పాఠశాలలో గడిపిన ఆనంద క్షణాలు,ఉపాధ్యాయుల బోధనలు,సహచర విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకుంటు తమ జీవిత ప్రయాణాలను పరస్పరం పంచుకున్నారు.ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు16సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు స్నేహ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన కార్యాలయం ఉపయోగపడుతుంది

కూసుమంచి మండల కేంద్రంలో ఈఆర్వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



కూసుమంచి, జూన్-08:లోకల్ గైడ్ :ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి



వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ.35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌళిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి వినియోగదారునికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.నూతనంగా నిర్మించిన ఈఆర్వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్‌కు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నా

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి,23.75కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వైద్య రంగాన్ని బలోపేతం చేస్తు ప్రజలకు వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూన్ 8:పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని, ఒకవేళ నిప్పు పెడితే రూ.5వేల నుంచి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో పంట అవశేషాలను కాల్చ వద్దు - ప్రకృతిని కాపాడండి అంటూ రైతులకు అవగాహన కల్పిం చేందుకు రూపొందించిన కరపత్రాలను ప్రజావాణి హాల్ లో కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వ్యవసాయ శాఖ ఏవోలు, ఏ ఈ వో లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చ డం వల్ల కలిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరిం చాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, డీఆర్డీవో వెంకట్ రాములు, డీ ఈ వో గోవింద రాజులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం..

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు నియోజక వర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతంగా ప్రజా దర్బార్ నిర్వహణ

రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి





ఏదులాపురం, జూన్-08:లోకల్ గైడ్ :ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 13 క్లస్టర్లలో విజయవంతంగా కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈరోజు మాత్రమే సుమారు 3,500 దరఖాస్తులకు పైగా రానున్నట్లు తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో నేడు ప్రజా దర్బార్ లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 5 వేల మంది వరకు ప్రజలు దరఖాస్తు సమర్పించేందుకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన 13 ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో వచ్చిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు నాగమణి, రోజా మాట్లాడుతూ గతంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందడం వల్ల తమపై ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం..

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్' ఎదులాపురం ' ఖమ్మం జిల్లాపాలేరు నియోజక వర్గంలో 14 క్లస్టర్లలో విజయవంతంగా ప్రజా దర్బార్ నిర్వహణరెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటిఏదులాపురం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల కార్యక్రమంలోభాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా కలెక్టర్



దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 13 క్లస్టర్లలో విజయవంతంగా కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 15 డివిజన్లకు సంబంధించి చివరి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ఈరోజు మాత్రమే సుమారు 3,500 దరఖాస్తులకు పైగా రానున్నట్లు తెలిపారు. చివరి దరఖాస్తు స్వీకరించే వరకు తాను స్వయంగా ఇక్కడే ఉండి ప్రజల వినతులు స్వీకరిస్తానని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు ఇప్పటి వరకు 66 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, నిర్మాణ పురోగతికి అనుగుణంగా ప్రతి సోమవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అనంతరం మూడవ, నాలుగవ విడతల్లో కూడా ఇళ్ల మంజూరు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు 21,536 దరఖాస్తులు అందాయని, అందులో అత్యధికంగా 9,731 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసమే వచ్చాయని తెలిపారు. పెన్షన్ల కోసం సుమారు 4,700 దరఖాస్తులు, భూ సమస్యలకు 4 వేల దరఖాస్తులు, గృహజ్యోతి పథకం కోసం 900 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరగడం వల్లే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని అన్నారు. కొద్ది రోజుల్లో ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో పాలేరు నియోజక వర్గ పరిధిలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో నేడు ప్రజా దర్బార్ లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 5 వేల మంది వరకు ప్రజలు దరఖాస్తు సమర్పించేందుకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో నిర్వహించిన 13 ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో వచ్చిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు నాగమణి, రోజా మాట్లాడుతూ గతంలో సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో తమ కుటుంబాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం




చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందడం వల్ల తమపై ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మెన్ నవీన్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం సర్వాయి గ్రామపంచాయతీ పరిధిలోని మల్కపల్లి గ్రామానికి చెందిన మడవి మహేష్ (19) కుటుంబ సభ్యులతో జరిగిన గొడవ నేపథ్యంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం మహేష్ ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జనసేన పార్టీ ఖండన ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

–మాధవరెడ్డి విడుదల చేయాలి..ప్రజా సమస్యలపై గళం విప్పే నాయకులను నిర్బంధించడం తగదు







సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల ప్రశ్నలు, విమర్శలు, ప్రజా సమస్యలపై గళం వినిపించడం ప్రతి రాజకీయ నాయకుడికి, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని జనసేన పార్టీ పేర్కొంది. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న జనసేన నాయకుడు మాధవరెడ్డిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆ పార్టీ నాయకులు విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించే నాయకుల గొంతుకలను అణచివేయడం ద్వారా వాస్తవ పరిస్థితులను దాచిపెట్టవచ్చేమో గానీ, సమస్యలకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు ప్రజల సందేహాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలిగి ఉండగా, భిన్నాభిప్రాయాలను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తుందని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తరఫున మాట్లాడే ప్రతి నాయకుడికి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తపరిచే హక్కు ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నిర్బంధాలు, వేధింపుల విధానాలను విడిచిపెట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజల స్వరాన్ని అణచివేసే ప్రయత్నాలు ఎంతకాలం కొనసాగినా, చివరికి ప్రజల తీర్పును ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అలాగే జనసేన నాయకుడు మాధవరెడ్డిపై నమోదైన కేసులను పునఃసమీక్షించి, ఆయనను వెంటనే విడుదల చేయాలని పోలీసు అధికారులను, ప్రభుత్వాన్ని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ప్రజల తరఫున, దేశ ప్రయోజనాల కోసం మాట్లాడే నాయకులను నిర్బంధించడం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నాయకులు కోరారు.

## మున్సిపలిటిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్08(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ ,పరకాల మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. పరకాల మున్సిపల్ కమిషనర్‌గా గ్రూప్–1 అధికారి పోతరాజు పవన్ ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలోవిధుల నిర్వహణ, మున్సిపాలిటీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్ర అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, మౌలిక వసతుల కల్పన, ఇంటి నంబర్ల కేటాయింపు, పట్టణ ప్రణాళిక, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, అక్రమ నిర్మాణాల నియంత్రణ, వివిధ గ్రాంట్ల కింద నిధుల వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ విస్తృతంగా సమీక్షించారు.మున్సిపల్ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సేవలను నిర్దేశిత గడువులోగా అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు.వీధి దీపాల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన కమిషనర్ పోతరాజు పవన్ పట్టణ అభివృద్ధి, ప్రజాసేవలకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, ఏఈ రవీందర్, టీపీఎస్ సుమన, టీపీబీఓ సందీప్, జూనియర్ అకౌంట్స్ అధికారి అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌లో స్వయం ఉపాధి దరఖాస్తులకే ప్రాధాన్యం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



భద్రాచలం : లోకల్ గైడ్ :గిరిజన దర్బార్‌లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకునేందుకు మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించబడవని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. దరఖాస్తుదారులు తమకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జతచేసి సమర్పించాలని సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో, సంబంధిత యూనిట్ అధికారుల సమక్షంలో జనరల్ డేవిడ్ రాజ్ గిరిజనుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు, మిగిలిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ అర్హులైన ప్రతి గిరిజనునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దర్బార్‌లో ఎక్కువగా పోడు భూముల సమస్యలు, పోడు పట్టాలలో పేర్ల మార్పులు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం, ఇందిరా గిరి జల వికాసం పథకం కింద బోర్లు, వ్యక్తిగత రుణాలు, గురుకులాల్లో ప్రవేశాలు, నూతన ఇసుక మరియు మత్స్య సహకార సంఘాల ఏర్పాటు, ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స, కిరాణా దుకాణాలు, ఏఎన్ఎం పోస్టుల మంజూరు తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, అర్హులైన వారికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ వేణు, ఎఫ్‌డీసీ ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, డీటీఎల్‌టీఆర్ మనిధర్, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ఈవో లింగ నాయక్, గురుకులం ఏవో నాగేందర్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, ఇతర శాఖల సిబ్బంది సాయి చందు, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేగ కల్యాణికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



ములుగు, జూన్ 8 (లోకల్ గైడ్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రేగ కల్యాణి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రేగ కల్యాణి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ప్రజా సేవలో మరింత ముందుండి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీరాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, నాయకులు వేల్పూరి సత్యనారాయణరావు, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణలు -- జూన్ 12లోపు నిరుద్యోగుల వివరాలు పంపాలి

ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్



భద్రాచలం : లోకల్ గైడ్ : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన యువతి, యువకులకు సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 25 రకాల కోర్సుల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి, వివిధ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ తెలిపారు. సోమవారం తన చాంబర్ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఎంపీడీవోలతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సెక్టార్ల పరిధిలో 2,500 మంది గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు 25 రకాల కోర్సుల్లో 90 రోజులపాటు శిక్షణ అందించి, వారు నేర్చుకున్న నైపుణ్యాల ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు అందించి జీవనోపాధి కల్పించే చర్యలు కూడా చేపడతామని పేర్కొన్నారు. భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం ప్రాంతాల్లో ఈ శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో ప్రతి కార్యదర్శి కనీసం పది మంది నిరుద్యోగ గిరిజన యువతి, యువకులను గుర్తించి వారి వివరాలను జూన్ 12లోపు పంపించాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. నిరుద్యోగుల జాబితాలో వారి పేరు, మొబైల్ నంబర్, ఎంచుకున్న కోర్సు వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. గ్రామాల్లో దండోరా వేయించి యువతకు అవగాహన కల్పించాలని, సర్పంచులు, యువజన ప్రతినిధుల సహకారంతో అర్హులైన యువతను శిక్షణలకు ప్రోత్సహించాలని కోరారు. ఏవైనా సందేహాలు లేదా ఇతర వివరాల కోసం ఖమ్మంలోని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఐటీడీఏ కార్యాలయంలోని జేడీఎంను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర పోర్టల్ ప్రారంభం యువతకు ఏడాది పొడవునా ఉపాధి అవకాశాలు

624 మందికి ఇప్పటికే ఉద్యోగ నియామక పత్రాలు -- అప్లైవిజ్ భాగస్వామ్యంతో డిజిటల్ ఉపాధి వేదిక ప్రారంభించిన సీపీ రష్మీ పెరుమాళ్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 8:సిద్దిపేట యువతకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర" వెబ్ పోర్టల్‌ను సోమవారం పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ప్రారంభించారు. అప్లైవిజ్ (గూజాజూశ్రీఎఇఅఓఓ) సంస్థ భాగస్వామ్యంతో రూపొందించిన ఈ పోర్టల్ ద్వారా ఉద్యోగార్థులు మరియు ఉద్యోగాలు కల్పించే సంస్థల మధ్య వారధిగా పనిచేయనుంది.ఏప్రిల్ 25న నిర్వహించిన "సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర -- మెగా జాబ్ మేళా 2026" విజయవంతమైన నేపథ్యంలో, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ఏడాది పొడవునా కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ డిజిటల్ వేదికను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సీపీ తెలిపారు.ఈ సందర్భంగా రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. యువత తమ విద్యా అర్హతలు, రెజ్యూమ్ వివరాలను నమోదు చేసుకుని నేరుగా వివిధ కంపెనీల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.గతంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, టెక్నికల్, సేల్స్ అండ్ సర్వీసెస్ రంగాలకు చెందిన 65 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా, 2 వేల మందికి పైగా యువత హాజరయ్యారు. ఇంటర్వ్యూల అనంతరం 624 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికై నియామక పత్రాలు అందుకున్నారని సీపీ వెల్లడించారు.ఉద్యోగార్థులు తమ ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌తో ఉచితంగా నమోదు చేసుకుని, విద్యార్హతలు, రెజ్యూమ్ అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. కంపెనీలు కూడా తమ అవసరాలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేసుకునే సౌకర్యం ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.పోలీస్ శాఖ అందిస్తున్న ఈ డిజిటల్ సేవలను యువత పూర్తిస్థాయిలో వినియోగించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలు సాధించుకోవాలని సీపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు కుషాల్కర్, సుభాష్ చంద్రబోస్, అప్లైవిజ్ సీఈఓ శ్యామ్ సంకీర్త్, ఏసీపీలు, సీఐలు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో 86 పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం -- బోధకులు, ఆయాల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూన్ 8:సిద్దిపేట జిల్లాలో ఈ విద్యా సంవత్సరంనుంచి నూతనంగా మంజూరైన 86 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. స్థానిక ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈ పూర్వ ప్రాథమిక కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధన అందించనున్నారు.ఈ పాఠశాలల్లో బోధకులు మరియు ఆయాలుగా పనిచేయడానికి స్థానిక అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. బోధకుల పోస్టులకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కలిగి ఉండాలని, పూర్వ ప్రాథమిక లేదా ప్రాథమిక విద్యకు సంబంధించిన కోర్సులు పూర్తి చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన బోధకులకు నెలకు రూ.8,000 గౌరవ వేతనం అందజేయనున్నారు.ఆయా పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించగా, ఎంపికైన వారికి నెలకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించనున్నారు.అభ్యర్థుల వయస్సు నోటిఫికేషన్ తేదీ నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనిక ఉద్యోగులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు వర్తించనుంది.స్థానిక అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జూన్ 8 నుంచి జూన్ 12 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు.దరఖాస్తు పత్రాలు, పూర్తి వివరాలు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో లేదా జిల్లా విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి వెల్లడించారు.

## ప్రజావాణికి 146 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 08 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 146 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో ముదిగొండ ప్రజలకు నూతన డిజిటల్. లైబ్రరి సేవలు



'లోకల్ గైడ్ . ముదిగొండ"–టి ఎస్ డబ్ల్యూ సి చైర్మెన్ రాయల నాగేశ్వరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఎండి ఖాదర్ బాబా..–భవన నిర్మాణానికి 40 లక్షలు కేటాయింపుకు చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ధన్యవాదాలు.. శిథిలావస్థలో ఉన్న భవన సముదాయం వద్ద ప్రభుత్వ స్థల కేటాయింపు కోసం ఆర్డీవోకు చైర్మన్ ఖాదర్ బాబా వినతి.స్పందించిన ఆర్డీవో..స్థల కేటాయింపు హామీ..–నూతన లైబ్రరీ ఏర్పాటు చర్యల పట్ల ముదిగొండ మండల ప్రజల హర్షం.ఖమ్మం జూన్ 06త్వరలో ముదిగొండ ప్రజలకు ఒక శుభవార్త... ప్రజలు పాఠకులు తమ పరిజ్ఞానాన్ని పెంపొందింప చేసుకునేందుకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు సహకారంతో నూతన లైబ్రరీ ఏర్పాటు కోసం చర్యలు వేగవంతమయ్యాయి.. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఎండి ఖాదర్ బాబా చొరవతో నూతన డిజిటల్ గ్రంధాలయ భవన సముదాయం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ ఖమ్మం జిల్లా గ్రంధాల సంస్థ చైర్మెన్ ఎండి ఖాదర్ బాబా వినతిపత్రం అందజేశారు.. స్పందించిన ఆర్డీవో శ్రీనివాస్ స్థల సేకరణ కోసం సంబంధిత తహసీల్దార్ ను ఆదేశించి... స్థలం కేటాయింపుకు ఆయ

## శేరిలింగంపల్లి అభివృద్ధికి రూ.2,000 కోట్ల పనులకు శంకుస్థాపన




హైదరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో సుమారు రూ.2,000 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫ్లైఓవర్లు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు నిర్వహించనున్న సందర్భంగా మియాపూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ యూత్ నాయకులు ప్రీతం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం రూ.2,000 కోట్ల నిధులను కేటాయించి ఫ్లైఓవర్లు, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించే కార్యక్రమాలను చేపట్టడం శుభపరిణామమని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక ప్రాంతంగా ఉన్న శేరిలింగంపల్లిని మరింత ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మియాపూర్‌లో నిర్వహించిన ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి....

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య,వి రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జన్నారం మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ తాను డిగ్రీ,పిజిడిసిఎ,డి ఈడి పూర్తి చేసి గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని,తనకు ఉపాధి కల్పించాలని కోరుతు ఆర్జీ సమర్పించారు.చెన్నూరు మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సైదల పద్మ తన ప్రజా పాలన వివరాలను దుగ్నేపల్లి



గ్రామపంచాయతీ నుండి చెన్నూరు మున్సిపాలిటీకి మార్పు చేయాలని కోరుతు అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కదారి బీరయ్య తనకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని,ఊరిలోని అందరి ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు తన భూమిలోకి రావడంతో వ్యవసాయ సాగు చేయలేకపోతున్నానని,ఈ విషయమై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణంలోని సుభాష్ రోడ్ కు చెందిన జె శాంతయ్య తాను సింగరేణి ఉద్యోగం చేసి పదవి విరమణ పొందానని,తాను కష్టార్జితంతో కొనుగోలు చేసిన ఇంటిని తన పెద్ద కుమారుడు ఆక్రమించుకున్నాడని,తన చిన్న కుమారునికి సింగరేణి ఉద్యోగం కల్పించానని,ప్రస్తుతం తన కుమారులు తన,తన భార్య బాగోగులు చూడడం లేదని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతు దరఖాస్తు అందజేశారు.భూపాలపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన బుర్ర లచ్చయ్య తన తండ్రి పేరిట జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామ శివారులో భూమి ఉందని,ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతు అర్జీ సమర్పించారు.భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి రాములు తనకు గతంలో 88శాతం దివ్యాంగత్వం నిర్ధారించబడి పింఛన్ మంజూరు అయిందని,ఇప్పుడు తక్కువ శాతంతో నిర్ధారించడంతో పింఛన్ ఆగిపోయిందని,నిరుపేద అయిన తన పరిస్థితి అర్థం చేసుకొని పింఛన్ ఇప్పించాలని కోరుతు దరఖాస్తు అందజేశారు.అదేవిదంగా మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ ప్రాంతవాసులు తమ ప్రాంతంలోని రైల్వే గేట్ వెనక ఏర్పాటు చేస్తున్న బార్ కం రెస్టారెంట్ నివాస గృహాల మధ్యన రైల్వే ఫుడ్ ఓవర్ బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్నందున అభ్యంతరాలు తెలుపుతున్నామని,బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు నిలుపుదల చేయాలని కోరుతు దరఖాస్తు అందజేశారు.పి డి ఎస్ యు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పట్టిక నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు.చెన్నూర్ పట్టణంలోని పద్మనగర్ కు చెందిన తన్నీరు ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 08 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను పక్కాగా జరిపించాలని అన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సిబ్బంది సాత్విక్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పణ.

అమ్మవారిని దర్శించుకున్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,
కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి దంపతులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 8.( లోకల్ గైడ్).నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మర్రిగూడ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు, స్థానిక కార్పొరేటర్,ఆలయ చైర్మన్, శ్రీమతి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి దంపతులు, 14వ వార్డ్ కార్పొరేటర్ బొజ్జ శంకరయ్య బ్రహ్మోత్సవాలలో పాల్గొని రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, ఏదుళ్ళ మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గురిజ వెంకన్న గౌడ్, మాలే చంద్ర రెడ్డి,గుమ్ముల నాగిరెడ్డి, బొజ్జచిట్టిబాబు, మర్రి సత్తయ్య,సుంకర బోయిన బాలయ్య, మందడి దామోదర్ రెడ్డి,సుంకర బోయిన రవి. దొండ ముఖేష్,జేరిపోతుల యాదయ్య,తుమ్మల మసూద్ రెడ్డి,మందడి మధుసూదన్ రెడ్డి,బొజ్జ సుధాకర్, జేరిపోతుల అశోక్, నిదానంపల్లి సాయి,బీపంగి చంటి,తెలుసూరి లింగస్వామి, చిలుముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణలో ప్రజల బాధ్యత అత్యంత కీలకం...

మున్సిపల్ కమిషనర్ రమేష్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజాపాలన 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6,21,26,30,33 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,సిఐ విహెచ్ హనుక్,ఎస్సై కిరణ్ కుమార్,సంబంధిత వార్డుల కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతు పట్టణ పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ప్రతి ఇంట్లో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త,పొడి చెత్త,పారిశుద్ధ్య చెత్త హానికారక చెత్తగా 4రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు.రోడ్లపై,ఖాళీ స్థలాల్లో మురుగు కాలువల్లో చెత్త వేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు ఇతర ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని కోరారు.ఒకసారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ పదార్థాలు పూర్తిగా కుళ్లిపోవడానికి సుమారు 400నుండి 500సంవత్సరాలు పడుతాయని వివరించారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు.అదేవిదంగా సిఐ,ఎస్సై ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని సూచించారు.అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,మొబైల్ ఫోన్ ఉపయోగిస్తు డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు.యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,డ్రగ్స్ నివారణ రోడ్డు భద్రత కోసం ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత ప్రజా భద్రత విషయంలో ప్రజల సహకారంతో పరిశుభ్రమైన,హరిత బెల్లంపల్లి నిర్మాణానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణకు సమాజం బాధ్యతగా ముందుకు రావాలి



రామగుండం, జూన్, 8 :(లోకల్ గైడ్)ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎన్‌టీపీసీ కాకతీయ హాల్‌లో ఎన్‌టీపీసీ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రత,గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణ చర్యలు,అలాగే మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖను మరియు డీ-అడిక్షన్ కేంద్రాలను ఎలా సంప్రదించాలనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్,డిప్యూటీ మేయర్,గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు,బలహీన నిర్మాణాలు భారీ వర్షాల సమయంలో ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు,కాలనీ నాయకులు తమ ప్రాంతాల్లో ప్రమాదకర భవనాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరగడం,సామాజిక మాధ్యమాల ప్రభావం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై పర్యవేక్షణ పెంచడంతో పాటు వారి మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిశీలించాలని సూచించారు.డీసీపీ మాట్లాడుతూ మహిళల భద్రతే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మైనర్ బాలికలు మోసపూరిత సంబంధాల బారినపడి ఇళ్ల నుంచి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.బాలికలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తేనే మహిళలపై జరిగే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో సురక్షిత వాతావరణం కల్పించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐలు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలుద్దీన్, ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్‌కిరణ్, లచ్చన్న,రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వ్యవసాయ సాగుకు ముందస్తు కార్యచరణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ అధికారులు,వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం జూన్,జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా,ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో గత 5,6సంవత్సరాలతో పోలిస్తే సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులు పంటల వైవిధ్యీకరణ,మిశ్రమ,స్వల్పకాలిక పంటల సాగు,వంటి



ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా అవగాహన కల్పించాలని,విత్తనాలు వేసే ముందు కనీసం 3నుండి 4రోజుల పాటు వర్షాలు కురిసి,భూమిలో ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల లోతు వరకు తగిన తేమ ఉన్న తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచనలు అందించాలని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని,పంట అవశేషాలను పొలాలలో తగులబెట్టే చర్యలను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడం,ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా నేలలో సారం తగ్గిపోవడం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొలాలలో పంట అవశేషాలను తగులబెట్టే రైతులపై గ్రామపంచాయతీల ద్వారా 2వేల 500రూపాయల నుండి15వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని,జరిమానా చెల్లించని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి టోకెన్ల జారీని నిలిపివేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు 8రకాల సన్న ధాన్యం సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.రసాయన వ్యవసాయం నుండి సహజ,సేంద్రియ వ్యవసాయానికి రైతులను మళ్లించే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన17క్లస్టర్లలో ప్రతి క్లస్టర్‌కు 125మంది రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ అందించి,దశల వారీగా సహజ వ్యవసాయ విధానాల వైపు మళ్లించాలని,నానో యూరియా వినియోగం,ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రాబోయే 10రోజుల పాటు వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా గ్రామాల వారీగా పర్యటించి రైతులతో సమావేశాలునిర్వహించాలని,వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులు,పంటల ఎంపిక,నీటి వినియోగం,సహజ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ప్రతి మండలంలో రైతు నమోదు కార్యక్రమ నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి,గ్రామ పర్యటనల అనంతరం నివేదికలను సమర్పించాలని తెలిపారు.వానాకాలం సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,సహాయ వ్యవసాయ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో 27,203 మెట్రిక్ టన్నుల యూరియా

రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు

యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా యూరియా పంపిణీ

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 08 : జిల్లాలో ఖరీఫ్ సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రాష్ట్రంలోని ఇతర అన్ని జిల్లాల కంటే నిజామాబాద్ జిల్లాలోనే అత్యధిక స్థాయిలో 27,203 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూస్తామని అన్నారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ఎరువులు పక్కదారి పట్టకుండా పారదర్శకమైన పంపిణీ కోసం యూరియా బుకింగ్ యాప్ దోహదపడుతోందని అన్నారు. ఈ యాప్ పనితీరును గమనించిన ఇతర రాష్ట్రాలు కూడా ఒక్క యూరియానే కాకుండా మిగతా అన్ని ఎరువులను కూడా బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఆయా మండలాల్లో ఏ డీలర్ వద్ద యూరియా అందుబాటులో ఉంది అనే సమాచారం తెలుసుకునే వెసులుబాటు ఉందని, రైతులు సమీప డీలర్ల వద్ద పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా ప్రతీ సొసైటీ వద్ద, ప్రతీ డీలర్ షాప్ లో ఎరువుల నిల్వల వివరాలను తెలియజేసేలా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. నకిలీ, నాసిరకం ఎరువులు, విత్తనాలకు ఆస్కారం లేకుండా మండల స్పెషల్ ఆఫీసర్లతో పాటు తహసిల్దార్లు, ఇతర అధికారులతో నిరంతరం తనిఖీలు జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు ఒకేసారి ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా, తమ అవసరాలకు అనుగుణంగా దశల వారీగా ఎరువులు తీసుకోవాలని, మోతాదుకు మించి వాడవద్దని హితవు పలికారు. ఎరువుల దుకాణాలు, వివిధ సంస్థల ద్వారా యూరియా, ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అంగీకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. యూరియా ఎరువులతో ముడిపెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

## పిల్లలు లేని వృద్ధురాలి ఆస్తిపై కన్నేసిన బంధువులు.. -న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు




పెద్దపల్లి , జూన్ 8:(లోకల్ గైడ్ )పట్టణంలోని బందారికుంట 19వ వార్డుకు చెందిన వృద్ధురాలు అవునూరి మధునమ్మ తన నివాస స్థలం, ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. పిల్లలు లేకపోవడంతో తన ఆస్తిపై బంధువులు కన్నేశారని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.మధునమ్మ తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త అవునూరి నర్సయ్య 2021లో కరోనా వ్యాధితో మృతి చెందారు. తమకు సంతానం లేదని, భర్త మరణించిన తర్వాత హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. బందారికుంటలో ఉన్న ఇంటి స్థలం గతంలో తమ మామ అవునూరి రాజబోస్ పేరిట గ్రామ పంచాయతీ ఉర్దూ రికార్డుల్లో నమోదై ఉందని, అనంతరం కుటుంబ వారసత్వం ప్రకారం అవునూరి చంద్రయ్య పేరిట మున్సిపల్ రికార్డుల్లో నమోదు అయిందని తెలిపారు. చంద్రయ్య మరణానంతరం ఆయన భార్య మల్లమ్మ, కుమార్తె పద్మ కలిసి వారసత్వ హక్కుల పేరుతో అక్రమంగా భూమి దాన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. తాను నివసిస్తున్న ఇల్లు, పాత ఇంటి స్థలంతో కలిపి సుమారు ఆరు గుంటల భూమిని సలిగంటి పద్మ పేరిట రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మధునమ్మ పేర్కొన్నారు. ఈ విషయం గత ఏడాది జరిగినప్పటికీ తనకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించారని ఆరోపించారు. అదేవిధంగా, ఈ విషయాన్ని అదే వార్డుకు చెందిన నల్లాల సురేష్ అనే వ్యక్తి దృష్టికి తీసుకెళ్లినా తనకు న్యాయం చేయకుండా పద్మకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తన ఇంటి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా సహకరిస్తున్నారని మధునమ్మ ఆరోపించారు. గతంలో ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించి తనకు న్యాయం చేశారని, అయినప్పటికీ ప్రస్తుతం తాను నివసిస్తున్న ఇంటిని కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మధునమ్మ తెలిపారు. ఫిర్యాదుపై కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ శాఖ అధికారులకు విచారణకు ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆస్తి వివాదంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మధునమ్మ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఆమె వెంట బోసల్లె హనుమయ్య ఉన్నారు.

## పీఎం డీ డీ కే వై పథకం వార్షిక ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష



నారాయణపేట జూన్ 8:పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం వార్షిక ప్రణాళికపై సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించడం మరియు రైతుల ఆదాయా లు, గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇస్తూ స్థిరమైన వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయాన్ని స్వీకరించ డమే పథకం ఉదేశ్యం అన్నారు. అయితే జిల్లాలో ఆ పథకం అమలుకు సంబం ధిత శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబం ధించిన వార్షిక ప్రణాళికను అమలు చేసేందుకు సమన్వ యంతో కృషి చేయాలని సూచించారు. వార్షిక ప్రణా ళిక అమలులో ఇన్నోవేటివ్ ఉండాలన్నారు. అంతకు ముందు ఆ పథకం నోడల్ అధికారి సాయిబాబా మాట్లాడుతూదేశంలోని 100 జిల్లాలలో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృ ద్ధికి శుభ పరిణామం అన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలు గు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో నే మూడు జిల్లాలు నాగర్ కర్నూల్, గద్వాల, నారాయ ణపేట ఎంపిక కావడం జరిగిందని ఆయన క్లుప్తంగా వివరించారు. గత జనవరి 3, 4, న జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ నారాయణ పేట జిల్లాలో పర్యటించి పథకం అమలు తీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ వెంకట్ రాము లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డిపివో సుధాకర్ రెడ్డి, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, నాబార్డు అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయంపై డీలర్లు పారదర్శకంగా ఉండాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




లోకల్ గైడ్, వికారాబాద్ :రైతులకు వానకాలం సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల విక్రయాలపై క్రమబద్ధీకరణ, నియంత్రణపై సంబంధిత డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ...జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. ఎవరైనా డీలర్లు అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా తీసుకోవడం జారుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, బ్లాక్ మార్కెట్లలో విత్తనాలు, నిషేధిత విత్తనాలు విక్రయించినట్లయితే అలాంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు తీసుకొని జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్స్



లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని పండించేందుకు రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని డీలర్లకు, అధికారులకు కలెక్టర్ సూచించారు. సన్న రకం వరిని సాగుచేసిన వారికి 500 రూపాయలు బోనస్ చెల్లించడం జరుగుతుందని, ఇట్టి విషయంపై రైతుల్లో అవగాహన కల్పించి జిల్లాలో 50 శాతం సన్నరకం వరిని సాగు చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహమేహర మాట్లాడుతూ...దేశానికి అన్నం పెట్టే అమాయక రైతులను మోసం చేయడం సరైంది కాదన్నారు. 70 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటారని వారి సంక్షేమాన్ని కోరుకోవడం మన అందరి బాధ్యత అని ఆమె అన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించిన వారిని గుర్తించేందుకు టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శ్రమదానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ),జూన్ 08 : ప్రజల భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సోమవారం నగరంలోని 41వ డివిజన్ వసంత్ నగర్ లో శ్రమదానం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు నగర మేయర్ కూరగాయల ఉమారాణి, డిప్యూటి మేయర్ సల్మా తహ్ సీన్, కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు స్థానికులతో కలిసి పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఖాళీ




స్థలాన్ని శ్రమదానంతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో శ్రమదానం అంశం లేనప్పటికీ, పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేయాలనే లక్ష్యంతో నిజామాబాద్ నగరంలో ప్రత్యేకంగా శ్రమదానం కారక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఖాళీ స్థలాలు కబ్జాకు గురి కాకుండా కాపాడుకోవాలని, తద్వారా ఆ స్థలాలను స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్కులు, వాకింగ్ ట్రాక్ తదితర వాటి కోసం వినియోగించుకునేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ప్రస్తుతం శ్రమదానం చేసిన సుమారు 10 వేల చదరపు గజాల మున్సిపల్ స్థలాన్ని పరిరక్షించేందుకు సరిహద్దులను గుర్తిస్తూ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదాన్ని అందించేలా పూల మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పూజిత, స్థానిక ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రవల్లి మండలానికి 98 శాతం టెక్ట్స్ బుక్స్ చేరిక

**ఎర్రవల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన టెక్ట్స్ బుక్స్‌లో 98 శాతం పుస్తకాలు మండలానికి చేరుకున్నాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీ.జీ అమీర్ పాష గారు తెలిపారు.**



మొదటి విడతలో భాగంగా -01 మొత్తం 12,903 టెక్ట్స్ బుక్స్ మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరుకున్నాయని, వాటిని నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు (గూ), ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలు మరియు కేజీబీవీ పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ నుండి పంపిణీ కార్యక్రమం ప్రారంభమై అన్ని పాఠశాలలకు పుస్తకాల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాజా, సీఆర్పీలు శ్రీనివాసులు, రాణి తదితరులు పాల్గొని పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమిషనర్, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



## అక్రిడేషన్లు వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇవ్వాలి.. జెఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్కు వినతి..




పెద్దపల్లి; జూన్, 8: (లోకల్ గైడ్)జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు తంగళ్ళపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కడేషన్ కార్స్ ఇవ్వాలని, ప్రతిరోజు వార్తను కవర్ చేస్తున్న విషయాలు డిపిఆర్ఓ కు తెలుసునని, మరి అలాంటి వారి అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 75% రాయితీ ఇవ్వాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఈసీ మెంబర్స్ వోడ్నాల లత, కన్నూరి రాజు, గౌరవ అధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్,ఉపాధ్యక్షులు దేవ్ రాజలింగం, రాజ్ కుమార్, నరసయ్య, రేవెల్లి తిరుపతి, వడ్లకొండ మహేందర్ గౌడ్, అశోక్, బాలరాజు, లింగయ్య, జెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# " డివిజన్ స్థాయి ప్రజావాణి సమస్యలు పరిష్కరించే వేదిక కావాలి "

డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణికి డివిజన్ స్థాయి అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలి.

సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి.

ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ హెచ్చరిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .జూన్ 8. (లోకల్ గైడ్)ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వినూత్నంగా ఆలోచించారు. సాధారణంగా ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలు విని పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. అయితే క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల సత్వర పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 30 న, జి ఓ 3 ద్వారా డివిజన్ స్థాయిలో కూడా జిల్లా స్థాయిలో మాదిరిగానే తప్పనిసరిగా ప్రజావాణిని నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు నల్గొండ జిల్లాలోని నల్గొండ,దేవరకొండ,మిర్యాలగూడ,చండూరు డివిజన్లలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. అయితే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా పిర్యాదుదారులు చందం పేట,నెరేడుగొమ్ము లాంటి సుదూర ప్రాంతాలనుండి వ్యయ ప్రయాసాలకోర్చి నల్గొండకు రావడం గమనించిన జిల్లా కలెక్టర్ తానే డివిజన్ స్థాయికి వెళ్లి ప్రజల సమస్యలు విని పరిష్కరించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరై ప్రజలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయికి ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు,పరిష్కరించి ఫిర్యాదులు,పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు,అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణికి హాజరైన డివిజన్ స్థాయి అధికారుల అటెండెన్స్ పరిశీలించారు. ప్రజావాణికి హాజరు కాని సహాయ ఎక్సయిజ్ అధికారి,మత్స్య శాఖ,అటవీ శాఖ,అల్పసంఖ్యాఖ ,పౌర సరఫరాల అధికారి,మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్,వ్యవసాయ సహాయ సంచాలకులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తప్పనిసరిగా డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలని, ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్న చిన్న సమస్యలకు కూడా ప్రజలు సుదూర ప్రాంతాలనుండి నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తున్నారని, అలాకాకుండా , ఏ సమస్య అయినా మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కారం కావాలని, ఆ విధంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు . తమ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు ప్రభుత్వ స్థాయిలో ఉంటే ఫిర్యాదుదాలకు తెలియజేయాలని, అలాగే సమస్య పరిష్కారమైతే ఆ విషయాన్ని కూడా ఫిర్యాదుదారుకు తెలియజేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారం కావాలని, ఒకసారి వచ్చిన ఫిర్యాదు దారు మళ్ళీ రాకూడదని," ప్రజావాణి డివిజన్ స్థాయిలో సమస్యలను పరిష్కరించే వేదికలు కావాలని" అన్నారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని, అందువల్ల ప్రతి సోమవారం ఉదయం10.15 గంటలకే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని, ఏ వారం ఫిర్యాదులు అదే వారం పరిష్కరించాలని ఆదేశించారు. దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలోని అన్ని చెరువుల ఎఫ్ టి ఎల్ నిర్ధారించాలని, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారిని, సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం విషయం పరిష్కరించాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. సోమవారం దేవరకొండ ఆర్ డి ఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి భూముల సమస్యలు,పిల్లలు తల్లిదండ్రులను పోషించని కేసులు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ,ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు వచ్చాయి. దేవరకొండ ఆర్ డి ఓ పి .పద్మప్రియ, డిఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్

# జూన్ 21న జరిగే నీట్ పునః పరీక్షను సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




లోకల్ గైడ్, వికారాబాద్ :సోమవారం కలెక్టరేట్ లో జూన్ 21న నిర్వహించే నీట్ పునః పరీక్ష కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ...జూన్ 21న నిర్వహించే నీట్ పునః పరీక్షను ఏటిఏ ( నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ) మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా జిల్లాలోని (5) పరీక్షల కేంద్రాల్లో నీట్ పునః పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5-15 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అదేవిధంగా వైకల్యం ఉన్న వ్యక్తులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6-15 గంటల వరకు పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. సాంఘీక సంక్షేమ బాలికల కళాశాల, కొత్తగడి లో 384, సాంఘీక సంక్షేమ బాలల కళాశాల, అనంతగిరిపల్లి లో 312, వికారాబాద్ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 240, సంఘం లక్ష్మీబాయి బాలిక గురుకుల కళాశాలలో 240, తాండూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 120 మొత్తం జిల్లాలో 1296 మంది నీట్ పరీక్షకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీట్ పునః పరీక్షను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, ప్రధానమంత్రి స్వయంగా పరీక్షా తీరును పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇలాంటి తప్పిదాలు జరగకుండా బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ముందస్తుగానే అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. జూన్ 20, 21వ తేదీల్లో నిరంతర విద్యుత్ సౌకర్యం కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలో ఫ్యాన్లు, తాగునీరు, మంచి లైటింగ్ లతోపాటు మహిళలకు ప్రత్యేకమైన టాయిలెట్ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం నుండి లైవ్ టెలికాస్ట్ ఉంటుందని, లైవ్ టెలికాస్ట్ ను కలెక్టరేట్ నుండి వీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏజెన్సీల ద్వారా అమర్చాలని, పరీక్ష కేంద్రం లోకి బయట వ్యక్తులు ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సు సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత సాయంత్రం కూడా బస్సులను సమకూర్చాలని కలెక్టర్ సంబంధిత అధికారికి సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సిబ్బంది, అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్, పై సర్వీస్ ను కూడా సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్నేహమేహర మాట్లాడుతూ... పరీక్షలు హాజవుగా జరిగేలా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఎలాంటి తప్పులు జరగకుండా ముందస్తుగానే ప్రతి ఒక్కటి చూసుకోవాలని సమస్య ఉంటే సరి చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రానికి పోలీస్ అధికారి నియమించడంతోపాటు పరీక్ష పూర్తయ్యాక సాయంత్రం 7 గంటల వరకు పోలీస్ బందోబస్తు ఉంటుందని ఆమె తెలిపారు. ఎస్కాట్ బృందాలను ఏర్పాటుచేసి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెహమత్ అలీ, నీట్ సిటీ కోఆర్డినేటర్ కే.సాయి లత, చీఫ్ సూపరింటెండెంట్ లు డి.రమాదేవి, వి.యాదయ్య , ఎం.శ్రీశైలం, సి.రాజు, పి.వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలి ప్రగతి ప్రణాళిక వార్డు సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 08 : పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిజామాబాద్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో గల చంద్రశేఖర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్ పూజిత అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని నిలువ చేయడం, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తడి, పొడి చెత్త, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఓటర్లు పాల్గొనాల్సిన ఆవశ్యకత గురించి ముఖ్యమైన అంశాలను నిర్ణీత తేదీలతో సహా బోర్డుపై రాసి చూపుతూ ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్/ డూప్లికేట్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీ.ఎల్.ఓ) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరిస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఓటర్లు ప్రీమ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేందుకు, అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఎస్.ఐ.ఆర్ నిర్వహిస్తున్నారని తెలిపారు. బీ.ఎల్.ఓలు అందించే ఎన్యుమరేషన్ ఫారంలో సరైన విధంగా వివరాలు నింపి తిరిగి బీ.ఎల్.ఓలకు అందించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ప్రీ-మ్యాపింగ్ చేసుకుంటే ఎన్యుమరేషన్ ఫారంలో ఎలాంటి వివరాలు లేకుండా కేవలం సంతకం చేసి ఇచ్చినా, ఓటరు జాబితాలో పేరు ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఉపాధి నిమిత్తం విదేశాలలో ఉంటున్న వారు ఆన్లైన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారం అందించవచ్చని అన్నారు. 01 జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 01 జూలై 1987 నుంచి 02 డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి, తాతయ్య లేదా నానమ్మ ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, 02 డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను పరిష్కరించి, అక్టోబర్ 01న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో బీ.ఎల్.ఓల కృషితో ప్రీ-మ్యాపింగ్ 69 శాతానికి చేరుకుందని, ప్రస్తుత చివరి దశలో ఇదే విధంగా కృషిని కొనసాగిస్తూ వంద శాతం మ్యాపింగ్ జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కాగా, వర్షాకాలం సమీపించిన దృష్ట్యా అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వంట గ్యాస్ సబ్సిడీ, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ అద్దె బస్సుల పంపిణీ తదితర వాటిని అమలు చేస్తోందని, మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. ప్రభుత్వ పతకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డివిజన్ ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




# అద్దె భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి.

టీఎస్పీటీఏ, ఉర్దూ ఉపాధ్యాయ సంఘం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 8. (లోకల్ గైడ్). అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టీఎస్పీటీఏ),ఉర్దూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి సుసేంద్రరావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అద్దె భవనాలలో నడుస్తున్న పలు ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాలకు మార్చిన నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలలకు కూడా సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం అమలు చేయనున్న రేషనలైజేషన్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని, ప్రాథమిక విద్యను విద్యార్థులకు దూరం చేసే పాఠశాలల విలీన ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని వినతి చేశారు. ఉర్దూ మీడియం పాఠశాలల విషయంలో మైనారిటీ విద్యార్థుల విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకొని, వాటిని యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీటీఏ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ గఫూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. షాహిన్ తయ్యబ్, అదనపు ప్రధాన కార్యదర్శి ఎ. రాములు, ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, ఉర్దూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జుబేర్, ప్రధాన కార్యదర్శి బియాబాని, అదనపు కార్యదర్శి ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట




భద్రాచలం : లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. ప్రజలు తమకు సంబంధించిన వివిధ సమస్యలను నేరుగా ప్రజావాణి ద్వారా తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన పలు అర్జీలు అందాయని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ తోట రవికుమార్, డీఎల్పీఓ సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ సతీష్‌తో పాటు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో ముగిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారుల 'తెలంగాణ దర్శన్' పర్యటన

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శిక్షణా అధికారులు



భూపాలపల్లి లోకల్ గైడ్ ప్రతినిధి:ప్రభుత్వ విధులు నిర్వహించే ప్రతి అధికారికి క్షేత్రస్థాయి అవగాహన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే గ్రామీణ, స్థానిక పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఎంతో అవసరమని ఆయన సూచించారు. డా. ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2025 బ్యాచ్ ఐఏఎస్ అధికారుల శిక్షణలో భాగంగా "తెలంగాణ దర్శన్" కార్యక్రమం కింద ఆరు మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు జూన్ 07, 08 తేదీలలో జిల్లాలో పర్యటించారు. రెండు రోజుల పర్యటన ముగిసిన అనంతరం సోమవారం శిక్షణా ఐఏఎస్ అధికారులు ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించిన పర్యటనకు సంబంధించిన వివిధ అంశాలను అధికారుల బృందాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు తాము గమనించిన అంశాలను కలెక్టర్‌కు వివరించారు.

**పర్యాటక, పారిశ్రామిక ప్రాంతాల సందర్శన:**

తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా ట్రైనీ అధికారులు రేగొండ మండలంలోని చారిత్రాత్మక పాండవులగుట్ట, చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ (కేటీపీపీ), అలాగే సింగరేణి ఓపెన్‌కాస్ట్ మరియు అండర్‌గ్రౌండ్ మైనింగ్ ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయి పనితీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖల సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# ప్రజావాణిలో వచ్చే పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా :సీఎం ప్రజావాణి మరియు జిల్లా ప్రజావాణి ద్వారా అందిన ప్రజల వినతులు, ఫిర్యాదులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఎలాంటి కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయో శాఖల వారీగా సమీక్షించి, ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా లో మొత్తం 110 దరఖాస్తులు , పెన్షన్, గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఏ డి సర్వే , భూ సమస్యలు, వివిధ సమస్యలపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించమన్నారు. అధికారులు ప్రజల వినతులపై నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి, జెడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజావాణి విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా, హైపో థలసేమియా నియంత్రణపై ప్రత్యేక దృష్టి

గర్భిణీలు, నవజాత శిశువులకు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి : డాక్టర్ విజయలక్ష్మి



కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ అనీమియా, హైపో థలసేమియా నియంత్రణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై జిల్లాలోని వైద్య అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో సికిల్ సెల్ అనీమియా, హైపో థలసేమియా కేసుల గుర్తింపు, నివారణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం గర్భిణీ స్త్రీలు మరియు వారి భర్తలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, ఇద్దరికీ పాజిటివ్‌గా తేలినట్లయితే గర్భస్థ శిశువుకు కూడా అవసరమైన పరీక్షలు చేపట్టాలని తెలిపారు. నవజాత శిశువులకు జననం జరిగిన 48 గంటల తర్వాత సికిల్ సెల్ అనీమియా, హైపో థలసేమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే స్టాఫ్ నర్సులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పరీక్షల విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా భద్రాచలం, చర్ల ప్రాంతాల్లో కొత్త కేసుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని పర్యవేక్షించాలని, అన్ని డెలివరీ పాయింట్లలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు శిక్షణ అందించి వారి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, డాక్టర్ దినేష్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదం పేరుతో చట్టవ్యతిరేక సమావేశం..11 మంది అరెస్ట్

-చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు

-శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్



సైబరాబాద్, జూన్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో భూ వివాదం నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా గుమికూడి ప్రజలలో భయాందోళనలు సృష్టించిన 11 మందిని పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు, జనచైతన్య కంపెనీకి సంబంధించిన భూ వివాదం విషయంలో శివప్రసాద్, శ్రీకాంత్ గౌడ్‌లు కొంతమందిని నానక్‌రామ్‌గూడలోని స్థలానికి పిలిపించినట్లు విచారణలో తేలింది. అక్కడ హర్విందర్ సింగ్, సూర్జీత్ సింగ్, మేరాజ్, జగదీష్ సింగ్, హరిప్రీత్ సింగ్, సిమ్రంజిత్ సింగ్, ఉపేందర్ సింగ్, చరణ్ సింగ్, బల్వేందర్ సింగ్, మన్మీత్ సింగ్ తదితరులు చట్టవ్యతిరేకంగా సమావేశమై ప్రజా శాంతికి భంగం కలిగించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో పాటు విధుల నిర్వహణకు ఆటంకం కలిగించినందుకు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నలుగురు నిందితులపై గతంలో కూడా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడైంది. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 189, 132, 270 కింద కేసు నమోదు చేసి నిందితులను న్యాయస్థానానికి తరలించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ..భూ వివాదాలు లేదా ఇతర ఆస్తి సంబంధిత సమస్యలను చట్టబద్ధమైన మార్గాలలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతులలోకి తీసుకోవడం, చట్టవ్యతిరేక సమావేశాలు నిర్వహించడం, ప్రజలలో భయాందోళనలు సృష్టించడం వంటి చర్యలను సైబరాబాద్ పోలీసులు ఎట్టి పరిస్థితులలోను సహించబోరని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామవరంలో అవగాహన కార్యక్రమం

పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం : జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్



భద్రాద్రి జిల్లా, రామవరం : లోకల్ గైడ్ :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) రామవరం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి సమాజ ఆరోగ్యానికి ఎంతో కీలకమని డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రపంచ మెదడు కణితుల దినోత్సవం, ప్రపంచ సముద్రాల దినోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే "తగ్గించు – మళ్లీ వినియోగించు – పునర్వినియోగం చేయు" అనే విధానాన్ని పాటిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. కూలర్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కవర్లు, ఖాళీ సీసాలు, పూల కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డయేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం, చిన్నారులకు విరేచనాల లక్షణాలు కనిపిస్తే వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు అందించి సమీప ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు మానవ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా ప్రాముఖ్యతను వివరించి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి బాలిక టీకా పొందేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. "ఆరోగ్యకరమైన పర్యావరణం -- ఆరోగ్యకరమైన జీవితం" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్లు పద్మ, శంకర్, సుధాకర్ రాజు, శంకరమ్మ, నర్సింగ్ అధికారి శ్రీనివాసరావు, కమ్యూనిటీ సమన్వయకర్త రాజేశ్వరి, దిలీప్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన మాజీ మంత్రి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 08 : రెండు రోజుల క్రితం కామారెడ్డి జిల్లా బస్వాపూర్ సమీపంలో జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గుప్తా వాహనాన్ని లారీ ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తాని పరామర్శించారు. ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, అదృష్టవశాత్తూ గణేష్ గుప్తా కు ఎలాంటి ప్రాణాపాయం లేదా గాయాలు కాకపోవడం పట్ల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు, ఆ సమయంలో చోటుచేసుకున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.


# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి...ఎసిపి కిరణ్ కుమార్.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు వ్యసనాలకు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ కోరారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక15వ వార్డు సభ సోమవారం బస్తీలోని కెపిఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు కనుమరుగవుతుందన్నారు. అలాగే మరి కొద్ది రోజుల్లో స్కూల్స్,కాలేజీలు ప్రారంభం కాబోతున్నాయి మహిళలు ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని రోడ్లపై చిలిపి చేష్టలు ఆకతాయి వేషాలు వేసే వారి గురించి తప్పకుండా తల్లిదండ్రులకు ఇంట్లో తెలియపరచాలన్నారు. 112నంబర్ కు డయల్ చేసి తెలియపరిస్తే పోలీసులు తప్పకుండా తగిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా కట్టడి చేస్తామని ఎసిపి తెలియజేశారు. వార్డు కౌన్సిలర్ వార్డు సభను ఉద్దేశించి చెప్పిన వివరణ ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు,2026వర్షపు నీటి సేకరణ నిర్మాణం,జల్ సంచయ్, జల్ భాగీధారి కింద నిర్మాణాలు,మురుగునీటి కాలువల పూడికతీత,శుభ్రపరచడం వర్షాకాల సన్నద్ధత కోసం కార్యాచరణ ప్రణాళిక,తాగునీటి సరఫరా నిర్వహణ నీరు నిలిచిపోకుండా నివారణ,పారిశుధ్యం రోడ్లు,వీధి దీపాల నిర్వహణ మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు ఫిర్యాదుల పరిష్కారం తెలియజేసి ప్రతి ఒక్కరు ఒక్క మొక్క నాటి ప్రకృతిని కాపాడుకుంటేనే మనకు భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. అదేవిదంగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పి పులియాల రవికుమార్ మాట్లాడుతు యువకులు నేటి తరంలో తప్పకుండా మంచి ఆలోచనలు కలిగి తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరం ఉండి మంచి భవిష్యత్తుకు మనమే దారి వేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరు కూడా ముఖ్యంగా గమనించాల్సింది ఎవరి కుటుంబంలోనైనా కార్యక్రమం జరిగినా కెపిఆర్ స్పోర్ట్స్ క్లబ్ ను ఫ్రీగా కార్యక్రమాలు చేయడానికి ఇస్తానని సభ సాక్షిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ రావు,ఎస్ఐ గోపాల్,మున్సిపల్ ఏఈ నిఖిల్,టిపిసిసి మంచిర్యాల జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,15వ వార్డు టేకులబస్తి ఇన్చార్జి కన్నూరి వెంకటేష్,నాయకులు కాశీపాక రాజారత్నం,కన్నూరి రాజలింగం,చింతల లోకేష్,బొల్లి వంశీ,అంగన్వాడీ టీచర్ పద్మ,15వ వార్డు అధికారి అంబలా రాజేంద్రప్రసాద్,ఎ అశోక్ కుమార్,ఆర్ పి శ్రీలత,ఆశా కార్యకర్త సుజాత మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నక్ష పైలట్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

మణుగూరు మున్సిపాలిటీలో నక్ష సర్వే పనులు పురోగతిలో ఉన్నాయి : జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం : లోకల్ గైడ్ :భూముల రీ-సర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు (నక్ష) కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్రంలో వివాదాలు లేని పారదర్శక భూపరిపాలన వ్యవస్థను తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం డిజిటల్ సర్వే కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నక్ష పైలట్ ప్రాజెక్టులకు ఎంపికైన జిల్లాల్లో సర్వే, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో రోవర్ పరికరాల ద్వారా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులకు ఖచ్చితమైన సర్వే చేపట్టి, భూ హక్కుల నమోదు (రికార్డ్ ఆఫ్ రైట్స్ – ఆర్ఓఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నక్ష పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని మణుగూరు మున్సిపాలిటీ ఎంపికైందని తెలిపారు. ప్రాజెక్టు అమలులో భాగంగా సర్వే, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సర్వే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మున్సిపల్ శాఖ ద్వారా భూ హక్కుల నమోదు ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 15 రెవెన్యూ వార్డులు ఉండగా, వాటిని 97 బ్లాక్‌లుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 7,524 ఆస్తులను గుర్తించడం జరిగిందని, వాటిలో 5,064 ఆస్తుల సర్వే పూర్తయిందని చెప్పారు. అలాగే 2,074 ఆస్తులకు సంబంధించిన డిజిటలీకరణ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. నక్ష ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు పారదర్శకమైన భూ రికార్డులను అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సహాయ సర్వే అధికారి శ్రీనివాస్, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ డిఎంహెచ్వో గా డాక్టర్ ఎస్ ..దుర్గా రామ్ కుమార్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్08(లోకల్ గైడ్ న్యూస్):వైద్య ఆరోగ్యశాఖ బదిలీల్లో భాగంగా హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఎస్ దుర్గా రాంకుమార్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ని కలిసి రిపోర్ట్ చేయడం జరిగిందని తెలిపారు. వీరు కూకట్పల్లి జోన్ డిఎంహెచ్వో గా పని చేస్తూ బదిలీపై హనుమకొండకు రావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ అల్లం అప్పయ్య ని ములుగు జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి ,డి ఆర్ ఓ శ్రీనివాస్ లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిడిప్యూటీ సివిల్ సర్జన్ లుగా డాక్టర్ సిహెచ్ మురళి, డాక్టర్ పవిత్ర లు జిల్లాకు బదిలీపై రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వోమదన్ మోహన్ రావు , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ రుబీనా అప్రోజ్ ఏవో కోలా రాజేశ్, జిల్లా మాస్ ఎడ్యుకేషన్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, హెచ్ ఈ ఈ ఓ చంద్రశేఖర్ , డిపిఓ రుక్మొద్దీన్, ప్రసన్న కుమార్ ,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో కాంగ్రెస్ అవగాహన శిక్షణ శిబిరం ముఖ్య అతిథిగా:నగరి ప్రీతం

అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి -- చెరుకు శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక (లోకల్ గైడ్) జూన్ 8:కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అబ్బాస్ అలీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని పేర్కొన్నారు. ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం టీపీసీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ శిబిరంలో కొత్త ఓటర్ల నమోదు, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను ఓటరు జాబితాలో చేర్చడం, పేరు మరియు చిరునామా మార్పులు, ఓటరు జాబితా సవరణలు, అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ దరఖాస్తు విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, 253 బూత్‌ల దీూలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ మరియు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

